మనం
నిజామాబాద్
కామారెడ్డి - ఆదిలాబాద్ - నిర్మల్

శనివారం | 6 జనవరి | 2018 | పేజీలు : 16

తెరాసలో చేరిన భజ్యానాయక్



తెరాసలోకి చేరుతున్న భజ్యానాయక్

వివరాలు 2 లో..

ఇసుకాసుర రాజ్యం



ఇందల్‌వాయి, జనవరి 5 మనంన్యూస్ : ఇందల్‌వాయి మండలం పాటితండాలో ఇసుక రవాణా ఇష్టరాజ్యంగా నడుస్తుందని చెప్పారు. ఉదయం 4.30 గల ప్రాంతంలో రెండు ట్రిపర్లు, రెండు ట్రాక్టర్లు కలిసి మొత్తం రోజుకు 20 ట్రిప్పుల చొప్పున అమ్మబడుతుంది. సుమారు ఇసుక రోజుకు ఒక్క ట్రిప్పుకు 18వేల నుంచి 20వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈవాహనాలను ఉదయం ఎస్సై రాజశేఖర్ పట్టుకొని సీజ్ చేయడం జరిగింది.నిన్న జరిగిన కామారెడ్డి సాయిలు విఆర్ఏ హత్యకు గురి అయ్యారు. అన్న విషయం ప్రస్తావించారు. వీరిపై కేసున మోదు చేశారు. లేనిదే నడపరాదన్నారు.



బీజేపీ పార్టీ అవకాశమిస్తే ఎంపీగా పోటి చేస్తా
: టక్కర్

- 1లక్ష కేసులు స్వయంగా వాదించి పూర్తి చేసా
- 1100 గ్రామాల్లో పేదలకు అన్ని రకాల సహాయం, స్కూలు పిల్లలకు ఆర్థిక సహాయం
- 66 సం||రాల వయస్సులో లక్ష కేసుల్లో ప్రపంచంలోనే ఎం.వి యాక్టులో మొదటి స్థానం
- బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు : టక్కర్

నిజామాబాద్ టౌన్, 5 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది ఉదాత్త హృదయుడు, అపర దానకర్ణుడు, సేవాతత్పరుడు, ఇంటికి వచ్చి వారిని ఆదుకుంటూ నిజామాబాద్ జిల్లాలో స్వంతగా 1లక్ష కేసులు వాదించి పూర్తి చేసిన న్యాయం చేసి జిల్లాలోని 1100 గ్రామాల్లో సేవలో విజయం సాధించానని 66 సంవత్సరాల వయస్సు ప్రస్తుతం 4 సంవత్సరాల నుంచి నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి, న్యాయమూర్తుల ఆశీర్వాదం పొందానని ఆనందం వ్యక్తం చేసారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అవకాశమిస్తే యం.పిగా పోటీ చేస్తానని సమిష్టి కృషితో నాయకులందరూ ఏకతాటిపై నిలిచి అంకిత భావం పనిచేస్తే

మిగతా 2లో..



'41ఎ సీఆర్‌పీసీ' చట్టాన్ని రద్దు చేయాలి
బార్ రాష్ట్ర అధ్యక్షుడు కె. హరిమోహన్ రెడ్డి

నిజామాబాద్ లీగల్, 05 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ జిల్లా న్యాయ స్థానాల సముదాయం యందు బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు ముఖ్యంగా ''41ఎ సిఆర్‌పిసి'' చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యంగా డిమాండ్ చేశారు. అదే విధంగా న్యావాదులకు ఫ్యామిలి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని మరియు రిటైర్డ్ అయిన న్యాయవాదులకు పెన్షన్ ఇవ్వాలని మరియు చనిపోయిన న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థికంగా 50 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.

అదే విధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయవాదుల సంక్షేమానికి నిధులు కేటాయించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ఆఫ్ బార్ రాష్ట్ర అధ్యక్షులు కె. హరిమోహన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు పి. రాజేశ్వర్ రెడ్డి మరియు న్యాయవాదులు విఘ్నేష్, మెట్టు నరేష్ కుమార్ పాల్గొన్నారు.

తెరాసలో చేరిన భజ్యా నాయక్

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 5 మనంన్యూస్ : బాన్సువాడ నియోజక వర్గ టిడిపి నాయకుడు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు భజ్యా నాయక్ నేడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్, ఐటిశాఖ మంత్రి కెటిఆర్ సమక్షంలో అనుచరులతో కలిసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

న్యాయవాద పరిషత్‌కు సహకరించాలి

రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్ రెడ్డి

నిజామాబాద్ టౌన్, 05 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యలయంలో జిల్లా న్యాయవాద పరిషత్ ఆద్వర్యంలో భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యకమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర న్యాయ వాద పరిషత్ అధ్యక్షుడు, హరిమోహన్ రెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గం పాల్గొన్నారు. ఈ కార్యకమంలో ముఖ్యఅతిధి ప్రసంగంలో హరిమోహన్ రెడ్డి ఉద్యోగులకు, సంఘ సభ్యులకు ప్రభుత్వ పరంగా అన్ని రంగాలలో ఆదుకొమ్మని, ఉద్యోగభద్రత కల్పించాలని పెన్షన్ ఇప్పించాలని, ఆర్యోగ్యకార్డులు ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యకమంలో బార్ అసోసియేషన్లు, బోధన్, కామారెడ్డి, నిజామాబాద్, ఎల్లారెడ్డి పాల్గొన్నారు. రాజేశ్వ రెడ్డి వెంకటేశ్వర్‌రావుదేశాయ్, నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశం, గోపాల్ రావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు మెరుగైన సేవలు

- సిఇఓ పద్మ



నిజామాబాద్ టౌన్, 05 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలోని జర్నలిస్టులకు కార్పోరేట్ వైద్యం అందించాలని శుక్రవారం వెల్‌నెస్ సెంటర్ నిజామాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమంలో సిఇఓ కల్వకుంట్ల పద్మ పాల్గొన్నారని వెల్‌నెస్ సెంటర్‌ను జర్నలిస్టులు వినియోగించుకుంటారని జిల్లా టియుజేయు అధ్యక్షుడు అంగిరేకుల సాయిలు, కార్యదర్శి మల్లెపూల లింబాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్పాటు చేసే సెంటర్ అందరికి అందుబాటులో ఉండాలని ప్రెస్‌క్లబ్ సమావేశంలో కోరారు. హెల్త్‌కార్డులు, స్కీంద్వారా కార్పోరేట్ వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతున్న సిఇఓ పద్మ

తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల ధర్నా



ఎడపల్లి, జనవరి 5 మనంన్యూస్ : కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారెగాం గ్రామంలో కంబపూర్ విఆర్ఏ సాయిలు ఇసుక మాఫియా వ్యక్తులు దారుణంగా హత్య చేశారని నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎడపల్లి మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం విఆర్ఏలు ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రోజాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కుంటఅబ్బయ్య, నీరడి రమేష్‌లు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు విఆర్ఏ సాయిలును ఇసుక ట్రాక్టర్‌తో ఢీకొట్టి దారుణంగా హత్య చేశారని ఆరోపించారు.

ఇసుక, కెనాల్ డ్యూటీలు వేస్తే ఇకనుంచి ఖచ్చితంగా విఆర్ఏకు ఆర్డర్ కాపీతో పాటు విఆర్వో లేదా ఆర్ఐని ఇవ్వాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన సాయిలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈధర్నాలో విఆర్ఏల సంఘం మండల కోశాధికారి ఎస్‌కె. ఖరీం, ఉపాధ్యక్షులు నాగరాజు, గైని ప్రకాష్, జి.సాయిలు, అబ్బయ్య, విఠల్, రఫిక్, శ్రావణ్, యాసుఫ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ అవకాశమిస్తే ఎంపీగా పోటి చేస్తా

ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంపై నమ్మకం ఉందని 19 రాష్ట్రలలో ఇప్పటికీ విజయ కేతనం ఎగుర వేసామని తెలంగాణాలో బిజేపి నాయకత్వంలో లోపంలేదని యం.పి స్థానంలో గెలుస్తామని 1996లో యం.పి స్థానానికి పోటీచేసి స్వల్పంగా ఓడానని, ఈ సారి అధిష్టానం టిక్కెట్టు ఇచ్చి ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. 1978 న్యాయవాద వృత్తిలో 40 సం॥రాలు స్వతహాగా లక్ష కేసులు వాదించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ అర్హుడనని తోటి హైదరాబాద్ న్యాయమూర్తులు హితవు ఇచ్చారు. అందరూ స్వార్ధంతో పని చేస్తారని, నేను నిస్వార్ధంగా పని చేస్తూ ఆస్థులు రెండున్నర ఏకరాలు అమ్మ బహుమతిగా ఇచ్చిందని, పేదలకు, అనాధలకు, ప్రభుత్వ(ఓబిహెచ్) స్కూల్లో ఆట వస్తువులు ఇస్తానని, క్రిస్‌మస్ ప్రతీ సంవత్సరం కేక్‌లు ఉచితంగా ఇస్తానని, అన్ని పండగలకు, కుల మతాలకు అతీతంగా జాతీ బేధం లేకుండ ధానం ఇస్తానని, ప్రపంచ చరిత్రలో 66 సం॥రాలలో 1లక్ష కేసులు వాదించి లక్షలాది కుటుంబాలకు కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారని టక్కర్ ప్రొద్దుటూరి హన్మంత్ రెడ్డి తెలిపారు. కుటుంబంలో ముగ్గురు డాక్టర్లు, న్యాయవాదులుగా ఉన్నారని, అందరూ సమాజ సేవలో అంకితమవుతున్నారని , పెద్ద అల్లుడు కంటి డాక్టర్ నిజామాబాద్ పట్టణంలో స్పెక్ట్ర ఆసుపత్రిలో సేవలందిచారని తెలిపారు.

సావిత్రిబాపూలె జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 5 మనంన్యూస్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వరలక్ష్మీ గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఅమ్మ సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న విఫ్ గంప గోవర్ధన్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతికి కుల మతాల బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి విద్యతోనే సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మహిళల అభ్యున్నతి కోసం కూడా చాలా కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయులకు ఎంతో ఆదర్శం అని అన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిప్పిరి ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ పిప్పిరి సుష్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ మసూద్ అలీ, జడ్పీటిసి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్ గంప గోవర్ధన్

ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

- మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేయాలి

- కె. చంద్రశేఖర్ సీపీఎం జిల్లా కార్యదర్శి

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 5 మనంన్యూస్ : జిల్లాలో ఇసుక మాఫియా బరితెగించి హత్యలు చేస్తుందని జిల్లాలో కొనసాగుతున్న ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాలోని జుక్కల్ నియోజక వర్గం పిట్లం మండలం కారేగాం గ్రామంలో మృతి చెందిన కాందార్ సాయిలు కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లాలో ఇసుక మాఫియా రోజురోజుకు పెరిగిపోతుందని అధికార పాఊర్ట నాయకుల అండదండలతో మరింత బరితెగించి, ఇసుక వ్యాపారం చేస్తున్నారని, జిల్లాలో పిట్లం, మద్నూర్, బిచ్కుంద, బీర్కూర్, బాన్సువాడ, జుక్కల్ ఏరియాలో మరింత విచ్చలవిడిగా వ్యాపారం చేస్తు కోట్లు గాడిస్తున్నారని ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని చనిపోయిన కాందార్ సాయిలు కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం ఇప్పించాలని, పదిలక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియా జిల్లాలో అరికట్టి పేద ప్రజలకు ఇసుక తక్కువ రేటులో అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కె. చంద్రశేఖర్ సీపీఎం జిల్లా కార్యదర్శి

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీవీఎస్ నాయకులు

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 5 మనంన్యూస్ : భారతీయ విద్యార్థి సేవ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల ముందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా బివిఎస్ జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణకు ప్రభుత్వం తిరుపతిరావు కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. కాని కమిటి నియమాల ప్రకారం ప్రతి విద్యాసంవత్సరం పదిశాతం ఫీజులు పెంచుకచ్చినవి. ఈకమిటీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికి అయిన విద్యార్థుల కార్పొరేట్ విద్యా సంస్థ ఫీజులను కట్టలేక ఎంతో మంది విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ విద్యా సంస్థకు వత్తాసు పలుకడమని విద్యార్థుల సంక్షోమం కొరకు పాటుపడాలని, లేని యెడల బివిస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరిస్తున్నాము. ఈకార్యక్రమంలో సంఘ నరేష్, సుభాష్, దేవరాజ్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన ర్యాలీ



బోధన్, జనవరి 5, మనంన్యూస్ : బోధన్ పట్టణంలో మున్సిఫల్ చైర్మన్ అనంపల్లి ఎల్లమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్వచ్ఛ సర్వేక్షన్ పై మున్సిఫల్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని పలు వార్డులో పర్యటిస్తు పట్టణంలోని స్వచ్ఛసర్వేక్షన్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని వార్డు ప్రజలను కోరారు. అనంతరం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో బహిరంగ ప్రదేశాలలో మాంసం అమ్మరాదాని దాని పై ఈలు వాలి ప్రజలు రోగాలభారిన పడే అవకాశం ఉందని వ్యాపారస్తులకు అయన సూచించారు. పట్టణంలోని మలవిసర్జన బహిరంగ ప్రదేశాలలో చేయరాదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తిగత మరుగుదోడ్ల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుడదని ప్రభుత్వం ప్రజలకు తడిచెత్త , పోడి చెత్త వెయుటక పంపిణీ చేసిన పాస్టిక్ డబ్బాలలో చె త్తను వెసి మి ఇంటికి వస్తున్న ఆటోలలో, ట్రాక్టర్‌లలో చెత్తను వెయాలని అంతేకాని పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి ప్రజలు రోగాల బారి పడకుండా చూడాలిన అయన తెలిపారు. పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్కరికి వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకునేల చూడాల్సిన బాద్యత సంబందిత అధికారులకు ఉందని ఇటి విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలని వారు కోరారు. అయన వెంట మున్సిఫల్ కమిషనర్ స్వామినాయక్, మున్సిఫల్ సిబ్బంది, అయా కాలని వాసులు ఉన్నారు.

వికలాంగులకు డబుల్ బెడ్‌రూమ్‌లో
5 శాతం కోటా కేటాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న అడివయ్య

బోధన్ టౌన్ ,జనవరి 5, మనంన్యూస్ : వికలాంగుల సమస్యలు పరిష్కారించాలని వికలాంగులకు 5వేల రూపాయిలు ఫించన్ మంజూరు చెయాలని డబుల్ బెడ్‌రూం ఇళ్ళలో 5 శాతం కెటాయించాలని కోరుతూ పిబ్రవరి 24, 25 తేదిలలో నిజామాబాద్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎన్.పి.ఆర్.డి రాష్ట్రా ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని సి.ఐ.టి.యు కార్యాలయంలో సమావేశంలో అయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వికలాంగులకు ఫించన్ ఓకే విదంగా అమలు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న ఫించన్‌ను వెంటనే పెంచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 10.40 లక్షల మంది వికలాంగులు ఉన్నారని 4.50 లక్షల మందికే ఫించన్లు అందుతున్నాయని మరో రెండు లక్షల మందికి సదరు సర్టిఫిక్ట్‌లు కల్గిఉన్న వారికి ఫించన్ రావడంలేదని అన్నారు. 2016 వికలాంగులకు అమలులోకి వచ్చి 13 నెలలు గడుస్తున్న నిబ్బందనలు పాటించడంలో విఫలం అవుతుందని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి. యు జల్లా కార్యదర్శి యేశాల గంగాధర్, ఎంపిఆర్‌డి జిల్లా ఉపాధ్యాక్షులు గైనిరాములు, జిల్లా నాయకులు నజీర్, దేవదాస్, నాగమల్లేశ్వరి, పంచారామ్, మంజూల , రమణరెడ్డి తదితరులు ఉన్నారు.

డి.ఎడ్ ఛాత్రోపాధ్యాయులకు పుస్తకాల పంపిణీ



బోధన్ టౌన్, జనవరి 5, మనంన్యూస్ : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల (జెసి)లో శుక్రవారం రోజున డీ.ఎడ్ చాత్రోపాధ్యాయులకు జనరల్ నాలెడ్జి పుస్తకాలను కళాశాల ప్రిన్సిఫల్ అశోక్‌కుమార్‌రోడే, ఎచ్.ఎం అజీముద్దిన్, హైస్కూల్ ఉపాధ్యాయులు నగేష్‌బాబు, కిశోర్, హరికృష్ణల చెతుల మిదుగా పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


వృధాగా ఉన్న వాటర్ ట్యాంక్

బోధన్ టౌన్, జనవరి 5, మనంన్యూస్ : బోధన్ పట్టణంలోని 23వ వార్డులో ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనివాసులు కోరుతున్నారు. గతంలో అధికారులకు ఎనోసారులు విన్నవించిన కుడా ఫలితం లేకుండా పోయిందనివారు ఆరోపిస్తున్నారు. తమ కాలనిలోని గజ్జర్‌గల్లి నందు కోని నెలలుగా మంచి నీటికోసం ఏర్పాటుచేసిన ట్యాంక్ వృదాగా ఉందని అక్కడ త్రాగునీరు సరఫరా చేసే పైపు లైను స క్రమంగా లేక పోవడంతో మంచినీరు తీసుకురావడానికి ఇబ్బందులకు గురిఅవుతున్నామని వారు అరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తమ కాలనిలో ట్యాంక్‌కు పైపులైన్ కలెక్షన్ మరమ్మత్తులు చేయించి వార్డు ప్రజలకు త్రాగునీరు సమస్య పరిష్కారం అవుతుందని కాలని వాసులు కోరుతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు వెంటనే స్పదించి సమస్యను పరిష్కారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కె. శివ, బి.రవి, భారత్, నరేష్ , సాయి, సతీష్, శివ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న గ్రామ సభలు



గ్రామసబలో మాట్లాడుతున్న హెల్త్‌సూపర్‌వైజర్

బోధన్ రూరల్,మనంన్యూస్ : బోధన్ మండలంలో ఆచన్‌పల్లి, పెంటాకలాన్, సిద్దాపూర్, చిన్నమావంది, కల్దుర్కి గ్రామాలలో శుక్రవారం రోజున ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆద్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో గ్రామస్తులు తమ సమస్యలను గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.

అనంరతం గ్రామంలో పలు సమస్యల పై తీర్మాణాలు చేసి పై అధికారులకు సమస్యల పై నివేదికను అందిస్తామని గ్రామాలలోని సమస్యలు పరిష్కారించేదుకు తమ వంతు బాద్యతగా కృషిచేస్తామని ఆయా గ్రామ సర్పంచ్‌లు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచన్‌పల్లి సర్పంచ్ వీరభద్రరావు, కార్యదర్శి హన్మంత్‌రావు, మాజి సర్పంచ్ సాయిలు, హెల్త్‌సూపర్‌వైజర్ జ్యోతి, పెంటకలాన్ సెక్రెటరి రేఖ, సర్పంచ్‌లు, గ్రామాల కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా గురుగోవింద్ సింగ్ జయంతి

బోధన్ రూరల్,మనంన్యూస్ : బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో శుక్రవారం రోజున గురుగోవింద్ సింగ్ 333 జయంతిని బిజెపి నాయకుడు చామకుర రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురుగోవింద్ సింగ్ సేవలు మరువలేవని అతని అడుగు జాడలో ప్రతి ఒక్కరు నడువాలని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో దయవత్‌నారాయణ, గణేష్, రాజేశ్, మాదప్ప, లింగం, కిరణ్, నారాయణ తదితరులు ఉన్నారు.



జయంతి జరుపుతున్న బిజెపి నాయకులు

రోడ్డు భద్రత బిల్లును రద్దుచేయాలి

బోధన్ టౌన్ ,మనంన్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన రోడ్డు బద్రత బిల్లును వెంటనే రద్దుచేయాలని కార్మికుల పట్ల యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని సంవత్సరం నుండి రావాల్సిన పెస్కెలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తు తెలంగాణ మజ్దూర్ యూనియన్ అద్వర్యంలో డిపోలోని కార్మికులు శుక్రవారం రోజున డిపోఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిసిలో ప్రైవేటి కరణను రద్దుచే యాలని సమస్థలో కాలిగాఉన్న ఉద్యోగాలు వెంటనే బర్థిచెయాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు మోబిన్, రిజినల్ మెంబర్ దయనంద్, ఎ.ఆర్.కె రెడ్డి, ఎస్.వి రావు, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రకాష్, ముఖిమ్, గంగాధర్, అఫసర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

బోధన్ రూరల్,మనంన్యూస్ : బోధన్ మండలం హున్సగ్రామానికి చెందిన మాజి ఎంపిపి గంగాజి శంకర్ కుటుంబాని శుక్రవారం రోజున మాజి మంత్రి సుదర్శన్‌రెడ్డి హున్స గ్రామంలోని తన నివాసం వద్దకు వెల్లి వారి కుటుంబ సభ్యులు అయిన శివదాస్‌పటేల్ సుభాష్‌పటేల్, శ్రావన్, సంజీవ్ కుమార్లును అయన పరమర్శించారు. అయన వెంటం ఎంపిపి గంగారెడ్డి, పోతిరెడ్డి, ఎం.పిటి.సి శంకర్, మాజి సర్పంచ్ శివరాజ్‌పటేల్ బుమాజి సుభాష్ , మాణిక్ , ఇ . నగేష్ గ్రామస్తులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



మాజీ ఎంపిపి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజి మంత్రి

ఒకరోజు వద్దు.. రోజు చేస్తే ముద్దు



ట్రాఫిక్ సమస్యను తీరుస్తున్న బోధన్ పోలీసులు

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 5 మనంన్యూస్: బోధన్ పట్టణంలో విచ్చలవిడిగా రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తు రోడ్లపై వాహనాలు పెట్టి ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్న వారిపై పోలీసులు అడపాతడపా చర్యలు తీసుకోవడం వల్ల ట్రాఫిక్ సమస్య తీరదండి. ఒకరోజు చేస్తే వద్దు, ప్రతిరోజు చేస్తే ఎంతో ముద్దు. ఇలా పోలీసు అన్నలు రోడ్లపై ఉన్న వాహనాలను ప్రతిరోజు తనిఖీ చేసి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటే ఈట్రాఫిక్ సమస్యతో ప్రజల ఇబ్బందులు తొలగి ప్రమాదాలు కాకుండా ఉంటాయి మరీ. ఇకనైనా బోధన్ పోలీసులు పోస్టాఫీసు ప్రాంతం నుంచి శక్కర్‌నగర్ చౌరస్తా వరకు నిత్యం ఏర్పడే ట్రాఫిక్ సమస్యను ప్రతి రోజు తనిఖీలు చేసి నివారించవచ్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేద కుంటుంబానికి అర్థిక సహాయం

వర్ని,మనంన్యూస్ : వర్ని మండలంలోని మోస్రా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గంగాధర్ అంత్యక్రియలకు వి.యం. ఆర్ ట్రెస్ట్ ఆధ్యక్షులు మల్లాద్రిరెడ్డి 10వేల రూపయాలు అందజేసినట్లు వర్ని కాంగ్రెస్ పార్టి అంద్యక్షులు పండరి శుక్రవారం తెలిపారు. అయన మృతికి వియం.ఆర్ ట్రెస్ట్ అధ్యక్షులు సానుభూతి తెలిపారు.

వర్ని యం.ఆర్.వోకు వినతి పత్రం

వర్ని,మనంన్యూస్ : వర్ని మండల కేంద్రంలోని తహసిల్దార్ హరిబాబుకు శుక్రవారం వి.ఆర్‌వోకు వినతి పత్రం అందజేశారు. పిట్లం మండలంలోని విఆర్‌వో సాయిలు హత్య చేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని మండలంలోని విఆర్‌వోలు కోరారు.

వెలుగని వీధి దీపాలు

వర్ని,మనంన్యూస్ : రుద్రూర్‌లోని 2వ వార్డులో గత నాలుగు రోజుల నుండి వీది దీపాలు వెలగడంలేదని కాలని వాసులు తెలిపారు. గ్రామ పంచాయితి సిబ్బందికి తెలిసిన పట్టించుకోవడంలేదని కాలని వాసులు అంటున్నారు. ఇప్పటికైన స్పందించి గ్రామ పంచాయితి సిబ్బంది వీదిదీపాలు వెలుగెటట్లు చూడాలని కాలనివాసులు కోరుతున్నారు.

8న ముగ్గుల పోటీలు

వర్ని,మనంన్యూస్ : సంక్రాంత్రి పండుగ సందర్భంగా ఈ నెల 8వ తేదిన సీసీడిలో మహిళలకు ముగ్గుల పోటీలు, రన్నింగ్ పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీసీడి మేనేజర్ టాగూర్ శుక్రవారం తెలిపారు. ఈ పోటీలు మాదాల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు సీసీడి అద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అయన అన్నారు. ఈ పోటీలు సోమవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంబిమవుతాయని మండల ంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ పోటీలు సీనియర్స్ మరియు జూనియర్స్‌కు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

బడాపహడ్ దర్గాను దర్శించుకున్న భక్తులు

వర్ని,మనంన్యూస్ : వర్ని మండలంలోని బడాపహడ్ దర్గాను శుక్రవారం పలు గ్రామాల ప్రజలు దర్శించుకుని పూజలు నిర్వహించారు. వారి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల పై అవగాహన



పంటలను పరిశిలిస్తున్న కె.వి.కె శాస్త్రావేత

బోధన్ రూరల్,మనంన్యూస్ : బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో శుక్రవారం రోజున పరాంపగత్ కృషి వికాస్‌యోజన సేంద్రియ వ్యవసయం పై రైతులకు కె.వి.కె శాస్త్రావేత రాజ్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. వర్నిమండలం పైడిమాల్ రైతులను కల్దుర్కి గ్రామ రైతు బస్వంత్ శంకర్‌గారి సేంద్రియ వ్యవసాయ సాగుచేస్తున్న పసుపు, శనగ, కంది పంటల క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎవో నగేష్‌రెడ్డి, ఎ.ఇవో సాయిలు, ముజమిల్, ప్రవల్లిక, రైతు కోఆర్డినేటర్ నరేష్ , ఎంపిటిసి ప్రకాష్ , రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





మృతదేహం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 5 మనంన్యూస్ః సదాశివనగర్ మండల అమర్లబండకు చెందిన మల్లారి బలవంత్ అనే 28 సంవత్సరాల వ్యక్తి ద్విచక్ర వాహనంపై రాత్రి 8గంటల ప్రాంతంలో రామారెడ్డి వెళ్తుండగా పోసానిపేట వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ కోసం తవ్విన కల్వర్టు గుంత వద్ద ప్రమాదసూచిక లేకపోవడంతో రాత్రి గుంతలు కనబడక 15 అడుగుల గుంతలో పడడం వలన అక్కడే మృతి చెందడం జరిగింది. మృతుడికి 2 సంవత్సరాల బాబు, 1నెల పాప ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఘటన స్థలానికి కాంగ్రెస్ నాయకులు నల్లమడుగు సురేందర్ చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కాంట్రాక్టర్‌ను అరెస్టు చేయాలన్నారు.

రేపు 'ట్రిపుల్ తలాక్' బహిరంగ సభ

- అధ్యక్షుడు, యం.పి సలావుద్దిన్ ఓవైసీ, వక్తలు హాజరు





నిజామాబాద్ టౌన్, 05 జనవరి, మనం న్యూస్ ః నిజామాబాద్ పట్టణంలో శనివారం రోజున ఖిల్లాలోని ప్రార్థన స్థలంలో రాత్రి 8 గంటలకు ఆలిండియా యంఐయం పార్టీ ఆద్వర్యంలో ట్రిపుల్ తలాక్ పై బహిరంగ సభ ఉందని ఈ సభకి వక్తలు ఆలిండియా యంఐయం అధ్యక్షులు సలావుద్దీన్ ఓవైసీ పాల్గొంటున్నారని నిర్వాహకులు వివరించారు.

కుర్నాపల్లిలో స్మశాన వాటికకు భూమిపూజ

ఎడపల్లి, జనవరి 5 మనంన్యూస్ : ఎడపల్లిలో మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఎంపిపి రజిత యాదవ్ ఆధ్వర్యంలో స్మశాన వాటికకు భూమి చేశారు. ఇట్టి స్మశాన వాటికకు ఎన్ఆర్ ఇజిఎస్ పధకం ద్వారా 10లక్షల రూపాయలను, గ్రామ పంచాయతీ ద్వారా 2లక్షల రూపాయల నిధులతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎంపిపి రజిత యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్, ఎంపిటిసి పరిగె అనిత సాయిలు, ఎంపిడివో రమాదేవి, ఎఇ స్రవంతి, ఇజిఎస్ టిఎ సాయిబాబా, జ్యోతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి



కామారెడ్డి ప్రతినిధి, జనవరి 5 మనంన్యూస్ : భారతీయ విద్యార్థి సేవ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల ముందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా బివిఎస్ జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణకు ప్రభుత్వం తిరుపతిరావు కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. కాని కమిటి నియమాల ప్రకారం ప్రతి విద్యాసంవత్సరం పదిశాతం ఫీజులు పెంచుకచ్చినవి. ఈకమిటీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికి అయిన విద్యార్థుల కార్పొరేట్ విద్యా సంస్థ ఫీజులను కట్టలేక ఎంతో మంది విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ విద్యా సంస్థకు వత్తాసు పలుకడమని విద్యార్థుల సంక్షోమం కొరకు పాటుపడాలని, లేని యెడల బివిస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరిస్తున్నాము. ఈకార్యక్రమంలో సంఘ నరేష్, సుభాష్, దేవరాజ్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గన్నారంలో క్యాలెండర్ ఆవిష్కరణ

ఇందల్‌వాయి, జనవరి 5 మనంన్యూస్ : ఇందల్‌వాయి మండలం గన్నారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఉదయం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ తపస్ ఇప్పకాయల సుదర్శన్ జిల్లా అధ్యక్షులు వారిచే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండల ప్రసిడెంట్ శ్యాంప్రసాద్, జనరల్ సెక్రెటరీ ప్రసాద్‌లు, శ్రీకాంత్, సభ్యులు కల్యాణ్, శ్రీను, సురేష్, సత్యంలు పాల్గొన్నారు.



దినఫలం (జనవరి 6)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో ప్రమోషన్, ఇష్టమైన ప్రాంతానికి బదిలీ వంటి వాటికి అవకాశం ఉంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. శుభ కార్యాలు జరుగుతాయి. పిల్లలు మీరు సంతోషించే పనులు చేస్తారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. కోర్టు వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

వృషభం
(కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయం నిలకడగా ఉంటుంది. కానీ వృథా ఖర్చు పెరుగుతుంది. ముఖ్యంగా శుభకార్యాల మీద అతిగా ఖర్చు చేస్తారు. ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. పై అధికారుల మెప్పు కోసం ప్రయత్నించండి. కోర్టు కేసు వాయిదా పడుతుంది.

మిధునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. ఆదాయం బాగానే ఉంటుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. తిప్పట ఎక్కువగా ఉంటుంది. పనులు వాయిదా పడతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆరోగ్యం కుదుట పడుతుంది. అయితే తిప్పట ఎక్కువవుతుందవి. ఖర్చులు పెరుగుతాయి. దూర ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. కుటుంబ సభ్యుల్లో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

బంధుమిత్రులతో సంబంధాలు దెబ్బ తినే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు లేకపోయినా ఖర్చులు మాత్రం పరిమితి దాటుతాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి లోటుండదు. అయితే, అర్ధాష్టమ శని ప్రభావం వల్ల తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

వ్యాపార విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్‌కు అవకాశం ఉంది. ప్రయాణాలు ఎక్కువవుతాయి.పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.స్నేహితులు మిమ్మల్ని స్వలాభానికి బాగా ఉపయోగించుకుంటారు.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగున్నా దానికి దీటుగా ఖర్చులు కూడా పెరుగుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. బంధు మిత్రులతో విందులు వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగంలో ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్ గానీ ఇప్పట్లో రాకపోవచ్చు. ప్రేమల్లో తొందరపాటు తగదు.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారే ఆలోచిస్తారు. ఆదాయం పెరిగే సూచనలున్నాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం
(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి పెరుగుతుంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మీకు ఇబ్బందులు సృష్టించవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది.

కుంభం
(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

కుటుంబ సభ్యులతో కలిసి శుభ కార్యాల్లో పాల్గొంటారు. పెళ్లి బాజాలు మోగుతాయి. ఉద్యోగంలో ప్రమోషన్‌కి, ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. సంతానానికి సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. పై అధికారులతో బాగానే ఉన్నా కింది ఉద్యోగులతో సమస్యలు తలెత్తుతాయి. పని భారం పెరుగుతుంది. ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

శాలివాహన సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

-మండల అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

-సంఘ భవన నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

కోనరావుపేట, జనవరి 5 (మనం న్యూస్) : కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న శాలివాహన సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలనీ ఆ సంఘం అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నిజామాబాద్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేశ్‌బాబు నిధుల నుంచి కుమ్మరి సంఘ భవన నిర్మాణానికి రూ. 3 లక్షలు నిధులు మంజూరు చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. భవన నిర్మాణం పనులు త్వరలోనే చేపడతామనీ అన్నారు. అంతేకాకుండా కాలక్రమేణా కుండలకు గిరాకీ తగ్గి ప్లాస్టిక్ వైపు మొగ్గులు చూపుతున్నారనీ, దీంతో తమకు ఉపాధి కరువైందన్నారు. దీనికి ప్రత్యామ్నయంగా ప్రభుత్వం ఉపాధి కల్పించాలనీ డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి కోసం ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలనీ ఆయన కోరారు. తెలంగాణ ఏర్పడ్డాక కుమ్మరుల బతుకులు మారాలనీ, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఇట్టి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేశ్‌బాబు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు దుపటి రమేశ్, భూమలింగం, నారాయణ, రాములు, రాజయ్య, శ్రీనివాస్, లక్ష్మన్ తదితరులు ఉన్నారు.



ప్రొసిడింగ్ కాగితం తీసుకుంటున్న శ్రీనివాస్, సంఘ సభ్యులు

సంఘం ఆసుపత్రి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



చెత్తను శుభ్రపరుస్తున్న దృశ్యం

మెట్‌పల్లి టౌన్, జనవరి 04, మనం న్యూస్: పట్టణంలోని సంఘం ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తాగునీటికి ఆధారమైన చెరువులోకి మురికి నీరు వెళ్లకుండా డ్రైనేజీ నీటిని దారి మళ్లించడం, చెరువులో వేసిన ప్లాస్టిక్ సంచులు, బట్టలు, ఇతర చెత్త చెదరాన్ని ఏరివేయడం, పరిసర ప్రాంతాలను శుభ్ర పరచడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అయాజ్ పాల్గొని చెత్తను శుభ్రపరిచారు. అనంతరం ప్రియదర్శిని కాలనీ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఆసుపత్రి వైద్యులు రాంచంద్రరెడ్డి, నాయకులు శాకిర్, విజయ్, రాజేశ్, రవింధర్, రమేశ్, 20 మంది ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జగిత్యాల/సారంగాపూర్, జనవరి 05 (మనం న్యూస్): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం జగిత్యాల శాసనసభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఉమ్మడి సారంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యక్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం నిర్వహించి, నారికేల నైవేద్యం



దుబ్బరాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్యకర్తలు



కేక్ కట్ చేస్తున్న కార్యకర్తలు

సమర్పించారు.అనంతరం ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడు దుబ్బరాజన్న ఆలయంలోనే జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నందున జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలకు దుబ్బరాజన్న ఆలయం ఆనవాయితీగా మారిందని, అందుకే ఇక్కడ ఆయన జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోండ్ర రాంచందర్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జడ్పీటీసీ సభ్యురాలు భుక్య సరళ, ఆకుల రాజరెడ్డి, కోలపాక లక్ష్మిరాజం, ఐతె దుబ్బయ్య, గొడిసె జితెందర్ యాదవ్, గంగారెడ్డి, గంప శ్రీనివాస్, తోడేటి శ్రీనివాస్, పూర్ణచందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, దోసారపు కమలాకర్, తోడేటి జనార్ధన్ గౌడ్ తదితర నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు.

కృష్ణ యాదవ కుర్మ సంఘం కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, జనవరి 5 (మనం న్యూస్) : మండలంలోని కొలనూర్ గ్రామ శ్రీ కృష్ణా యాదవ కుర్మ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరవేణి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా గద్ద రవి, కోశాధికారిగా పేద్ది మల్లేశం, సభ్యులుగా గంగుల వేంకటేశం, శ్యామల శ్రీనివాస్, పెద్ది రాజు, దానేవేణి ఎల్లయ్య, ఎగుర్ల శ్రీ శైలంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు. సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.



తిరుపతియాదవ్

బెల్లంపల్లిని డిజిటల్ పట్టణంగా మార్చాలి

– ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, జనవరి 5, (మనం న్యూస్) ః బెల్లంపల్లి పట్టణాన్ని డిజిటల్ పట్టణంగా మార్చాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి మండలంలోని కాసిరెడ్డిపల్లి గ్రామంలో, తాండూర్ మండల కేంద్రంలో మన తెలంగాణ–డిజిటల్ తెలంగాణ గోడ ప్రతులను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఐటిశాఖ మంత్రి కేటీఆర్ డిజిటల్ తెలంగాణను చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సురేందర్‌రావు,మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింగం, తాండూర్ జెడ్పీటిసి సురేష్ బాబు, ఎంపిపి సుభాష్‌రావు, భవిత డిగ్రి కళాశాల కరస్పాండెంట్ భవనరుషి, ఎంపిటిసి తార, సర్పంచ్ క్రిష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

గురిజాల ట్రస్టు ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు



మాట్లాడుతున్న గురిజాల రాధకిషన్

మంచిర్యాల, జనవరి 5, (మనం న్యూస్) ః గురిజాల ట్రస్టు మంచిర్యాల ఆధ్వర్యంలో మార్చి 20న ఉదయం 11.15 పద్మావతి ఫంక్షన్ హాల్‌లో కుల,మతాలకు అతితంగా సామూహిక వివాహాలు నిర్వహించబడుతాయని గురిజాల ట్రస్టు చైర్మన్ రాధకిషన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టుద్వారా బంగారు గంటె పుస్తెలు, వెండి మట్టెలు, వరునికి ఒక జతపెండ్లి బట్టలు, వధువుకు ఒకజత పెండ్లి అందజేయబడుతుందన్నారు. అమ్మాయి, అబ్బాయి తరుపన 40 మంది వసతి భోజన వసతి కల్పించబడునని తెలిపారు. అమ్మాయి 18 సంవత్సరాల వయస్సు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి ఆధార్, తెల్లరేషన్‌కార్డు ఉన్నవారే అర్హులని తెలిపారు. దరఖాస్తులు అర్చనటెక్స్ మంచిర్యాలలో లభించునని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదిలోగా దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుండా సుధాకర్, సి.అనూఫ్, అరుణ్, రవిందర్‌రావు, పి.వి.శేఖర్, మధుసుధన్‌రావు, పి.తిరుపతి, సుధాకర్‌రావు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను వెలికితీస్తున్న కోలాటం ఆటలు

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ ః తెలంగాణ ప్రాచిన కళలను కోలాటం ఆటలతో మహిళలు వేలికితీస్తున్నారని ఎంపీపీ గొపాగాని సార్య గౌడ్,జెడ్పిటిసి లంక సదయ్యలు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో కోలాటం బృందం 30 మంది మహిళలు పోచమ్మ బొనాలను నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ గ్రామాల్లో కోలాటం ఆటలు తెలంగాణ సంప్రాదాయ సంస్కృతికి ప్రతీకలుగా నీలుస్తున్నాయన్నారు. మహిళలు కలిసి కట్టుగా ఆడుకొవాలని సూచించారు. మహిళలు, ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచ్ ముద్దసాని స్వరూప,రాజయ్యలను శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు నేత్తిన బొనాలతో,ఆటపాటలతో పోచమ్మ తల్లి వద్దకు చేరి మొక్కులు తిర్చుకున్నారు.ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం కొంరయ్య,అనుముల రాజయ్య,గొనె శ్యామల,మాదాసి శ్రీనివాస్,సదయ్య,మల్లేశం నాయకులు రాజ్‌కుమార్,సతీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కోలాట బృందంతో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్

సార్వత్రిక వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థి బృందం

జైపూర్, జనవరి 5, (మనం న్యూస్) ః జైపూర్ మండలంలోని పౌనూర్ రెవెన్యూ శివార్‌లో గల తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్ వ్యవస్థాయ క్షేత్రాన్ని జగిత్యాల జిల్లా ధర్మపురి మండ లంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయ, విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎఈఓ తిరుపతి, అఖిల్ పాల్గొన్నారు. ఎఈవో తిరుపతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా విద్యార్థి దశ నుండి ప్రకృతి(సేంద్రియ) వ్యవసాయం గురించి తెలుసు కోవాలని, తమ తల్లిదండ్రులకు సేంద్రియ వ్యవసాయం యొక్క లాభాలు తెలుపాలన్నారు. చాలా దూరం నుండి మా మండలం వచ్చి ప్రకృతి వ్యవసాయం ఫీల్డ్ చూడటం చాలా సంతోషం అన్నారు. అనంతరం వాణిసూక్ష్మనీటిపారుదల పద్ధతులు, సహజ ఎరువుల తయారీ, ఎరువుల వాడకం వివిధ నీటి పారుదల పద్ధతులు, మొదలైన విషయాలు చెప్పారు. ఈ ప్రధానోపాధ్యాయుడు బుచ్చన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తున్నా దృశ్యం

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

బెల్లంపల్లి టౌన్, జనవరి 5, (మనం న్యూస్) ః త్రిబుల్ తలాక్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ శుక్రవారం బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల హేమాజీ మాట్లాడుతూ రాజ్యసభలో త్రిబుల్ తలాక్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం సరైందికాదని అన్నారు. వెంటనే ఆ ఆలోచనను ఉపసంహ రించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీనాయ కులు కేశవరెడ్డి, కుసుమభాస్కర్, ప్రకాష్,గోవర్ధన్ పాల్గొన్నారు.

తెక్వాండోతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

లక్షేట్టిపేట, జనవరి 5, (మనం న్యూస్) ః విద్యార్థులకు తైక్వాండో కరాటే వల్ల ఆత్మ రక్షణతోపాటు, ఆత్మస్థైర్యం కూడా పెరుగుతుందని మండల విద్యాధికారి రవిందర్ అన్నారు. మండలంలోని గుల్లకోట గ్రామంలో కొదండరామాలయం ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రంమలో సర్పంచ్ బోగ చంద్రయ్య, కోచ్ వెంకటస్వామి, కామెండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గుల్లకోటలో గ్రామ సభలు

లక్షేట్టిపేట, జనవరి 5, (మనం న్యూస్) ః లక్షేట్టిపేట మండల ంలోని జెండా వెంకటపూర్, గుల్లకోట గ్రామాల్లో శుక్రారం గ్రామసభలు నిరవ్యహించారు. అధికారులు గ్రామాభివృద్ధి పనులు తదితర అంశాల గురించి చర్చించారు. ఇంటింటికి తప్పని సరిగా మరుగుదోడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోగ చంద్రయ్య, ఎంపిటిసి సునిత, నిరోష, ఈవోపిఆర్‌డి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

లక్షేట్టపేట, జనవరి 5, (మనం న్యూస్) ః విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియాంబర్స్‌మెంట్‌లు త్వరగా విడుదల చేయాలని కొరుతూ శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మైనార్టీ వేల్ఫేర్ అధికారి శ్యామాలదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ దుంపల రంజిత్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బంబదులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు ఆవునూరి వెంకటేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి సెపక్ తక్రా క్రీడలు ప్రారంభం

నస్పూర్, జనవరి 5, (మనం న్యూస్) ః శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం పరిధిలోని నస్పూర్ సిఈఆర్‌క్లబ్‌లో నాల్గర సీనియర్ అంతర్జిల్లా తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సింగరేణి జీఎం ఎం.డి.సుభా నీతెలిపారు. ఈ క్రీడకు పెట్టిన పేరు మలేషియన్ హేర్, సెపక్ అంటే బాల్ అని, తక్రా అంటే కిక్ అని అర్థం. మొదటిసారిగా ఈ క్రీడలను 198లో భారతదేశంలో ప్రవేశపెట్టారు. ఈ మొట్టమొదటి ఏషియన్ గేమ్ అని, ఇండియాకు పరిచయం చేయడం జరిగింది. ఆ తరువాత 1986

బదలీలు సహజమే : సబ్ కలెక్టర్

బెల్లంపల్లి టౌన్, జనవరి 5, (మనం న్యూస్) ః ఉద్యోగులకు బదిలీలు సహజమేనని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ పి.ఎస్.రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ఆర్డివో క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళ్తున్నా ఆర్డివో వీరన్నకు విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎక్కడ విధులు నిర్వహించినా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకర్గంలోని తాహసీ ల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ చైర్మన్ ప్రవీణ్

బెల్లంపల్లి టౌన్, జనవరి 5, (మనం న్యూస్) ః బెల్లంపల్లిలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్ పి.ఎస్.రాహుల్‌రాజ్‌ను శుక్రవారం మంచిర్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, బెల్లంపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ చిలువేరి నర్సింగంలో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్‌కల్టెకర్ పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న గాలికుంటు వ్యాధి టీకాలు



టీకాలు వేస్తున్న దృశ్యం

జైపూర్, జనవరి 5, (మనం న్యూస్) ః జైపూర్ మండలంలని శివ్వారంలో శుక్రవారం నాడు ఉదయం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నజీం మాట్లాడుతూ పశు సంపదను పెంచుటకు, పశువులకు వచ్చె రోగాలను నివారించుటకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మంగా డిసెంబర్ 29 నుండి జనవరి 13 వరకు జైపూర్ మండలంలోని అన్ని గ్రామాపంచాయితీల్లో పశువులకు టీకాలు వేస్తున్నామని అన్నారు. రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించకోని పశు సంపదను కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వంబర్‌రెడ్డి, పశుమిత్ర సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?



కామారెడ్డి కల్చరల్, 05 జనవరి, మనం న్యూస్ : గుడికి వెళ్ళిన ప్రతివారు ప్రదక్షణలు చేస్తారు. ప్రదక్షణలు రెండు రెండు రకాలుగా చేస్తాం. ఒకటి ఆత్మ ప్రదక్షణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షణ చేస్తాం అయితే చాలా మందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో ''మనం'' ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పింస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షణలు చేయవలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. ''మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి ఈ విధంగా ప్రదక్షణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షణలు చేస్తోందా..? అనే విషయం పక్కన పెడితే, భూమి ప్రదక్షణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యుని నుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షణలు చేస్తుంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవుని నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

ఎన్ని సార్లు చేయాలి ?

ప్రదక్షణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడు సార్లు చేయాలని చెబితే, మరికొందరేమో ఐదు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే. .

ఎన్ని ప్రదక్షణలైనా కానీ అవి బేసి సంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3,5,11 ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్ళే, ఆ గుడికి సంబంధించిన స్తోత్రం పఠిస్తూ ప్రదక్షణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్తోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

ఎవరికి వారు తమకు తెలిసినంతవరకు మననం చేసుకుంటూ ప్రదక్షణ చేస్తే సరిపోతుంది. అలౌకిక విషయాలను పక్కనబెడితే. . ప్రదక్షణ శరీరానికి, మనస్సుకు కూడా ఉపయోగకరంగానే వుంటుంది.

అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

- గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు అందని పౌష్టికాహారం
- ఆగ్రహం వ్యక్తం చేసిన తహసీల్దార్ లత



రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్



భోజనాలను పరిశీలిస్తున్న తహసీల్దార్



ఎడపల్లి, జనవరి 5 మనంన్యూస్: ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో శుక్రవారం రోజు తహసీల్దార్ లత ఆకస్మీక తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీలో భాగంగా గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందడంలేదని కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి రోజువారీ నివేదికలను పొందుపర్చడం లేదని కేంద్ర నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో 2 కేంద్రాలలో ఇదే పరిస్థితి కనిపించడంతో అంగన్‌వాడీ టీచర్లపై ఆమె మండిపడ్డారు. టీచర్ల పనితీరు సరిగ్గా లేన్నందున తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రాలకు వచ్చే చిన్నారుల, గర్భిణీ స్త్రీల సంఖ్యకు అనుగుణంగా కోడిగుడ్లు, భోజనం సక్రమంగాపెట్టడం లేదని ఆమె పేర్కొన్నారు. ఇక మీద ఇదే పరిస్థితి నెలకొంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదేవిధంగా పిల్లలకు మెనూ ప్రకారం భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె సూచించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించారు. వారు కూడ మెనూ ప్రకారం భోజనం పెట్టక పోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ లత, విఆర్‌వో పూల్‌సింగ్ పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభ



గ్రామ సభ నిర్వహిస్తున్న తహసీల్దార్



1-బి నమూనా పత్రాలను అందిస్తున్న

ఎడపల్లి, జనవరి 5 మనంన్యూస్: ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్, ఎడపల్లి గ్రామాలలో శుక్రవారం భూప్రక్షాళనలో భాగంగా రెవెన్యూ గ్రామసభలను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ లత మాట్లాడుతూ భూప్రక్షాళన సర్వేలో వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి 1-బి నమూనా పత్రాలను రైతులకు అందించడం జరిగిందన్నారు. ఠానాకలాన్ గ్రామం నుంచి 35 పౌతి దరఖాస్తులు రాగా వారి దరఖాస్తులనుపరిశీలించి వారికి 1-బి నమూనా పత్రం, ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన 1-బి నమూనా పత్రంలో ఏమైనా అభ్యంతరాలుంటే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈకార్యక్రమంలో తహసీల్దార్ లత, గ్రామ సర్పంచ్ ఎర్ర అబ్బయ్య, ఎంపిటిసి ఆకుల సురేష్, విఆర్‌వో పూల్‌సింగ్, ఉపసర్పంచ్ కాపు నగేశం, రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు పాల్దా గణపతిరెడ్డి, సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షులు పాల్దా రాజారెడ్డి, వార్డు మెంబర్లు వకీల్ శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, గ్రామ రైతులుతదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు తక్కువ ధరల్లో దుస్తులు

– మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అక్తర్



నిజామాబాద్ టౌన్, 05 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో శుక్రవారం రోజున రాష్ట్రపతి రోడ్డులో ఈడెన్ ప్రత్యేకంగా షోరూం ఏర్పాటు చేసామని నిజామాబాద్, హైదరాబాద్ షోరూంల కన్నా తక్కువ ధరలకు ఇస్తామని నాణ్యత లోపంలో అంగీకరించకుండా ఏర్పాట్లు చేసామని టైలర్ స్థాయినుండి షాపు యజమానిగా ఎదిగిన అనుభవం ఉందని పేదవారిని ఆదుకునే లక్ష్యంతో రూ॥ 500 నుండి ఎన్నో రకాల దుస్తులు అందుబాటులో ఉంచామని ప్రొప్రైటర్ మహమ్మద్ అక్తర్ వివరించారు.



మహాపడి పూజ – మహా భిక్ష తోనే

అదృష్టాల్లో భక్తులు

– ప్రభాకర్ గుప్తా



నిజామాబాద్ టౌన్, 05 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో గురువారం రాత్రి గాజుల్‌పేట్ లోని అయ్యప్ప భక్తుడు ప్రభాకర్ గుప్తా, మహాపడి పూజ, మహా భిక్షతో కాలనీ ప్రజలకు ఘనంగా నిర్వహించి అయ్యప్ప అనుగ్రహం 16 సం॥రాల నుండి పొందుతున్నాని సంతోషాన్ని వ్యక్తం చేసారు. అయ్యప్ప ఆలయంలో ప్రతీ రోజు అన్నదానం అయ్యప్ప స్వాములకు, కన్నె స్వాములకు ప్రత్యేకంగా నిష్టగా ఉంటారని, అయ్యప్ప స్వాములు, కన్నె స్వాములు ప్రీతిగా ఉంటారని ప్రభాకర్ గుప్తా వివరించారు. ప్రతి నెల 2 రోజులు ప్రస్తుతం కెరళ గుడి తెరుస్తున్నారని నవంబర్ నుండి మండల పూజ కార్యక్రమాలతో స్వాములు 41 రోజులు దీక్షలు చేస్తారని ప్రభాకర్ గుప్తా వివరించి భిక్ష కార్యక్రమంలో గురుస్వాములు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, రాంచందర్, వినోద్, కిషన్ గౌడ్, తదితరులు పాల్గొని భజన కార్యక్రమాలు చేసారు.



దుబ్బలో బీటి రోడ్డు, కల్వర్టుకు 5లక్షల కేటాయింపు

ఎమ్మెల్సీ ఆకుల లలిత

నిజామాబాద్ టౌన్, 05 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో దుబ్బ ప్రాంతంలో గల పవర్ హౌజ్ దగ్గర శుక్రవారం రోజున 40వ డివిజన్ లో కల్వర్డు, బీటీ రోడ్డు శంకుస్థాపన ఎమ్మెల్సీ ఆకుల లలిత చేసారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆకుల లలిత ప్రసంగంలో మారుమూల ప్రాంతాలను అభివృద్దిలో బాగంగా ఈ రోడ్డును ఎంతో మంది వినియోగించుకుంటారని స్లమ్ ఏరియా ప్రాంతాలలో పేద వారు జీవిస్తారని, వారందరికి కాంగ్రెస్ పార్టి ఆదరిస్తోందని ఆకుల లలిత అన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ ఓడ్డెపు లింగం, దిలిప్ పవార్, డిల్లీ , అజ్జన్ సుదర్శన్, లక్కం రెడ్డి, కేశవేణు, సృజన్, గడుగు గంగాధర్, కాలనీ వాసులు తదీతరులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆకుల లలిత

సూపర్‌సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతం

కరెంట్ అఫైర్స్

సైన్స్ అండ్ టెక్నాలజీ

సూపర్‌సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతం

గగనతల రక్షణ కోసం దేశీయ పరిజ్ఞానంతో రూపొం దిన సూపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతమైంది. తక్కువ ఎత్తు నుంచి (30 కిలోమీటర్లలోపు) వచ్చే ఎటువంటి ఖండాంతర క్షిపణులైనా ఇది ధ్వంసం చేయగలదు. ఈ ఏడాది ఇప్పటివరకు ఇలాంటి మూడు క్షిపణులను భారత్ విజయవంతంగా పరీక్షించింది. వివిధ ఎత్తుల్లో ఖండాంతర క్షిపణుల నుంచి పూర్తి స్థాయి రక్షణ కోసం గత ఏడాది మార్చి 1న, ఫిబ్రవరి 11న రెండు పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. డిసెంబర్ 28న నిర్వహించిన మూడో పరీక్షలో చండీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ ప్రదేశం నుంచి పృథ్వీ క్షిపణిని ప్రయోగించారు. రాడార్స్ నుంచి సిగ్నల్స్ రాగానే బంగాళాఖాతంలోని అబ్దుల్‌కలాం (వీలర్ ద్వీపం) ద్వీపంలో ఉన్న సూపర్‌సోనిక్ క్షిపణి వెంటనే పృథ్వీ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. భూమికి సుమారు 15 కి.మీ. ఎత్తులోనే ఏడీ పృథ్వీని అడ్డుకుని ధ్వంసం చేసిందని పేర్కొన్నా యి. 7.5 మీటర్ల పొడవుండే ఈ క్షిపణిలో నావిగేషన్ సిస్టం తోపాటు హైటెక్ కంప్యూటర్‌ను కూడా అనుసంధానం చేశారు. అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ తర్వాత ఈ పరిజ్ఞానాన్ని కలిగి ఉన్న దేశం నాలుగో దేశం భారత్.

కోల్‌కతాలో రెండో టీయూ-142 మ్యూజియం

భారత్ నావికాదళంలో సుదీర్ఘ సేవలందించిన మరో యుద్ధ విమానం రెండో మ్యూజియంగా మారబోతోంది. ఒక దాన్ని ఇటీవలే విశాఖ సాగర తీరంలో ఏర్పాటు చేయగా.. ఇప్పుడు రెండో దాన్ని కోల్‌కతాలో మ్యూజి యంగా తీర్చిదిద్దనున్నారు.

అవార్డులు

డాక్టర్ నాగేశ్వరరెడ్డికి ఐఎంఏ జీవిత సాఫల్య పురస్కారం

హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటాలజీ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డికి 'ఐఎంఏ డాక్టర్ ఎంజీ గర్గ్ జీవిత సాఫల్య పురస్కారం లభించింది. ముంబైలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.కె.అగర్వాల్ చేతుల మీదుగా డిసెంబర్ 28, 2017 ఆయన ఈ అవార్డు అందుకున్నారు.

అంతర్జాతీయం

సయీద్ ర్యాలీలో పాలస్తీనా రాయబారి

ముంబై ఉగ్రదాడుల ప్రధాన సూత్రధారి, లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్‌తో కలిసి పాకిస్థాన్‌లోని పాలస్తీనా రాయబారి అబు అలీ వేదిక పంచుకోవడా నికి భారత్ తప్పుబట్టింది. పాలస్తీనా రాయబారి అద్నన్ హైజాను విదేశాంగ కార్యాలయానికి పిలిపించి భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో పాలస్తీనా.. పాక్‌లోని తమ రాయబారికి ఉద్వాసన పలికింది. ఈ సంఘటనపై తీవ్ర పశ్చాత్తాపం వెలిబుచ్చడంతోపాటు సయీద్ కార్యక్రమంలో తమ రాయబారి పాల్గొనడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని పాలస్తీనా స్పష్టం చేసినట్లు భారత్ తెలిపింది.

సంక్షోభ ప్రాంతాల్లో చిన్నారుల పరిస్థితి దారుణం

సిరియా, యెమెన్, దక్షిణ సూడాన్, మయన్మార్, ఇరాక్ తదితర దేశాల్లోని సంక్షోభ ప్రాంతాల్లో చిన్నారుల పరిస్థితి దారుణంగా ఉందని యునిసెఫ్ వెల్లడించింది. తీవ్రవాద గ్రూపుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న కొందరు పిల్లలు అక్కడి నుంచి బయట పడ్డాక భద్రతా బలగాల చేతుల్లో పడి మరోసారి అణచివేతకు, వేధింపులకు గురవుతున్నారని పేర్కొం ది. ఈ పిల్లల పాలిట 2017 క్రూరమైన ఏడాదిగా నిలుస్తోందని యునిసెఫ్ తాజా నివేదిక వెల్లడించింది.

నివేదికలోని ముఖ్యాంశాలు:

- నైజీరియా, చాద్, నైజర్, కెమెరూన్‌ల్లో విస్తరించి ఉన్న బోకోహరం ఉగ్రవాద సంస్థ 2016 కంటే 2017లో ఐదు రెట్లు ఎక్కువగా చిన్నారులను ఆత్మాహుతి దళాలుగా మార్చింది.
- తిరుగుబాటు ద్వారా సెంట్రల్ ఆఫ్రికా రిపబ్లిక్‌లో బోకోహరం ఆధిపత్యం పెరిగాక ఎంతో మంది పిల్లలు హత్యాచారాలకు గురయ్యారు. బలవంతం గా సాయుధ ముఠాల్లో చేర్చబడ్డారు.
- కాంగోలో రాజకీయ, సాయుధ హింస కారణంగా 8.5 లక్షల మంది పిల్లలు ఇళ్లకు దూరమయ్యారు.
- సోమాలియాలో 2017 అక్టోబర్ నాటికి 1800 మంది పిల్లలను సాయుధ గ్రూపులో చేర్చుకు న్నారు. దక్షిణ సూడాన్‌లో 19 వేల మంది పిల్లలు కూడా ఈ జాబితాలో భాగంగా ఉన్నారు.
- మూడేళ్ల అంతర్గత సంక్షోభం కారణంగా యెమెన్‌లో 5000 మంది అమాయక చిన్నారులు మరణించారు. 18 లక్షల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు.
- ఇరాక్, సిరియాలో పిల్లలు మానవ కవచాలుగా ఉపయోగపడుతున్నారు. ఈ ఏడాది ఆఫ్ఘనిస్తాన్‌లో 700 మంది పిల్లలు చనిపోయారు.
- రోహింగ్యాల పిల్లలను ఒక క్రమ పద్ధతిలో మయన్మార్ నుంచి బయటకు తరిమేస్తున్నారు. ఆ దేశంలోని సగానికిపైగా రోహింగ్యాలు పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కు పారిపోయేలా అక్కడి ప్రభుత్వం దాడులు, హింసాకాండకు దిగింది.

పాక్‌కు ఆర్థిక సాయం నిలిపేస్తాం: అమెరికా

ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోన్న పాకిస్థాన్‌కు ఆర్థిక సాయం నిలిపేస్తామని అమెరికా హెచ్చ



రించింది. ఇన్నాళ్లూ తమకు అండగా ఉండేందుకు పాకిస్థాన్‌కు ఆర్థిక సాయం చేస్తున్నప్పటికీ.. పాక్ మాత్రం పచ్చి అబద్ధాలతో మోసం చేస్తోందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్రంగా మండిపడ్డారు. ఇన్నాళ్లుగా అందిస్తున్న సాయం ఇకపై ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. సాయం కొనసాగిస్తున్నందుకు అమెరికా నేతలను మూర్ఖులను కుంటున్నారా? అని ట్విట్టర్‌లో జనవరి 1న ఘాటుగా విమర్శించారు. సాయం రూపంలో అమెరికా మించి భారీ మొత్తం అందుతున్నప్పటికీ.. పాక్ అవస్తవా లతో తమను మోసం చేస్తోందని ఆరోపించారు. ఇప్ప టివరకు 33 బిలియన్ డాలర్ల (దాదాపు 2.1 లక్షల కోట్లు) సాయం అందిస్తే.. ప్రతిగా పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాద కేంద్రాలకు రక్షణ కల్పిస్తోందని మండిప డ్డారు. ట్రంప్ ట్వీట్‌కు సరైన సమాధానమిస్తామని పాక్ ప్రతిస్పందించింది. ఉగ్రవాదంపై ప్రపంచానికి వాస్తవా లు చెబుతామని పేర్కొంది. ట్రంప్ పాక్‌ను హెచ్చరిస్తూ చేసిన ట్వీట్.. ప్రధాని మోదీ దౌత్యనీతి ఫలితమేనని బీజేపీ పేర్కొంది.

సౌదీ, యూఏఈలో తొలిసారి వ్యాట్

ఇంతవరకు పన్నురహిత దేశాలుగా పేరుపడ్డ సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లు గల్ఫ్‌లో తొలిసారి విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చాయి. సౌదీ అరేబియా కొత్త సంవత్సరం రోజున.. పెట్రోల్ ధరల్ని 127 శాతం పెంచింది. ఆదాయాన్ని పెంచుకోవడం, ప్రపంచ ధరల్లో మాంద్యం కారణంగా ఏర్పడ్డ బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు గత రెండేళ్లుగా గల్ఫ్‌లోని ముడి చమురు ఉత్పత్తి దేశాలు చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగానే తాజాగా వ్యాట్‌ను అమల్లోకి తెచ్చారు. అధిక శాతం వస్తువులు, సేవలకు వర్తించే ఐదు శాతం అమ్మకం పన్నుతో రెండు ప్రభుత్వాలు 2018లో 21 బిలియన్ డాలర్లు వసూలు చేయొచ్చని అంచనా.

ఈజిప్ట్ మాజీ అధ్యక్షుడికి మూడేళ్ల జైలు

న్యాయ వ్యవస్థను దూషించినందుకు ఈజిప్ట్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ మోర్సీకి ఆ దేశ న్యాయ స్థానం డిసెంబర్ 30న మూడేళ్ల జైలుశిక్షతోపాటు 20 లక్షల పౌండ్ల జరిమానా విధించింది.

లైబీరియా కొత్త అధ్యక్షుడిగా జార్జ్ వేహ్

లైబీరియాలో జరిగిన ఎన్నికల్లో దేశ అధ్యక్షుడి గానే జార్జ్ వేహ్ ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం డిసెంబర్ 29న ప్రకటించింది. ఆయన జనవరి 22న అధ్యక్ష పదవి చేపట్టనున్నారు.

ఆర్థికం

ఆర్‌కామ్‌ను కొనుగోలు చేయనున్న జియో

అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూ నికేషన్స్ ఆస్తులను అన్న ముకేశ్ అంబానీ టెలికం కంపెనీ రిలయన్స్‌కు చెందిన జియో కొనుగోలు చేయనుంది. ఆర్‌కామ్‌కు చెందిన స్పెక్ట్రమ్, మొబైల్ టవర్లు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్, మీడియా కన్వర్జన్స్ నోడ్స్ (ఎంసీఎన్)ను రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ కంపెనీ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ కొనుగోలు చేయబోతోంది. ఈ మేరకు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని జియో తెలిపింది. ఈ డీల్ విలువ రూ.24,000 -రూ.25,000 కోట్ల శ్రేణిలో ఉండొచ్చని బ్యాంకింగ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రూ.45,000 కోట్ల రుణ భారంతో కుదేలైన ఆర్‌కామ్‌కు ఈ ఆస్తుల విక్రయం ఊరటనిచ్చే విషయం. ఈ డీల్ వచ్చే ఏడాది జనవరి నుంచి మార్చి మధ్య పూర్తయ్యే అవకాశాలున్నాయని అంచనా.

మొండి బకాయిల్లో 5వ స్థానంలో భారత్

అంతర్జాతీయంగా మొండి బకాయిల భారం (ఎన్‌పీఏ) మోస్తున్న దేశాల జాబితాలో భారత్ 5వ స్థానంలో నిలిచింది. అలాగే.. బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, ఇండియా) దేశాల్లో భారత్‌దే మొదటి స్థానం. ఈ మేరకు డిసెంబర్ 28న ఓ నివేదిక విడుదల చేసిన కేర్ రేటింగ్స్.. భారత బ్యాంకుల మొండి బకాయిల భారం రూ.9.5 లక్షల కోట్లని పేర్కొంది. మొత్తం రుణాల్లో ఈ పరిమాణం దాదాపు 10 శాతం. ఈ విషయంలో భారతదేశం హైరిస్క్ కేటగిరీలో నిలిచింది. యూరోపియన్ యూనియన్ (ఈయూ)లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నాలుగు దేశాలు గ్రీస్ (36.4 శాతం), ఇటలీ (16.4 శాతం), పోర్చుగల్ (15.5 శాతం), ఐర్లాండ్ (11.9 శాతం) మొండి బకాయిల భారాన్ని మోస్తున్నాయి. ఈ నాలుగు దేశాలు జాబితాలో మొదటి స్థానాల్లో ఉన్నాయి. భారత్ తర్వాత ఆరో స్థానంలో రష్యా (9.7 శాతం), ఏడో స్థానంలో స్పెయిన్ (5.3 శాతం) నిలిచాయి.

రూ.2 వేల దాకా డెబిట్ కార్డు చెల్లింపులపై చార్జీలు లేవు



డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా కేంద్రం మరిన్ని చర్యలు చేపడుతోంది. ఇందు లో భాగంగా డెబిట్ కార్డులు, భీమ్ యాప్ ద్వారా రూ.2000 వరకు చెల్లింపులపై లావాదేవీల చార్జీలను రద్దు చేసింది. ఇటు కొనుగోలుదారులకు అటు వ్యాపా రస్తులకు ప్రయోజనకరంగా ఉండేలా సదరు మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) చార్జీల భారాన్ని ప్రభుత్వమే రెండేళ్లపాటు భరించనున్నట్లు ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి రాజీవ్ కుమార్.. మైక్రోబ్లాగింగ్ సైటు ట్విటర్‌లో పోస్టు చేశారు. జనవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. తాజా నిర్ణయంతో ఖజానాపై రూ.2512 కోట్ల మేర ప్రభావం పడనుంది.

రాష్ట్రీయం

అమరావతిలో ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు భూమిపూజ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తుళ్లూరులో రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్ భవన సముదాయ నిర్మాణానికి డిసెంబర్ 28న ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనం ఏ రూపంలో అయినా అది పోలీసు, ప్రభుత్వం ఉదాసీనత వల్లే జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఏ తప్పు చేసినా న్యాయస్థానాల్లో ఏదో రకంగా తప్పించుకోవచ్చని చాలా మంది అనుకుంటున్నారన్నారు. నేరాల ఆధారాలకు సంబంధించి ఫోరెన్సిక్ ల్యాబ్ సమర్థంగా పనిచేసి తప్పుచేసినవారు తప్పించుకోకుండా చేయాలని సూచించారు. రూ.254 కోట్లతో ఈ ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మిస్తున్నారు.

హైదరాబాద్‌లో రోబో పోలీస్ ప్రారంభం



పోలీసు విభాగంలో అత్యాధునిక సాంకేతిక విధానాలతో రూపొందించిన రోబో పోలీస్‌ను తెలంగాణ ఐటీ సెక్రటరీ జయేశ్ రంజన్ డిసెంబర్ 29న ప్రారంభించారు. ఈ రోబో డిసెంబర్ 31 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తుంది. టీ-హబ్‌లో స్టార్టప్ కంపెనీగా ప్రారంభమైన హెచ్‌బోట్స్ రోబోటిక్స్ కంపెనీ పోలీస్ రోబోను రూపొందించింది. ఈ రోబో పోలీసు అన్ని విషయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఫిర్యాదులు తీసుకుని కంట్రోల్ రూమ్‌కు చేరవేస్తుంది, అనుమానితులను, బాంబులను గుర్తిస్తుంది. దుబాయ్‌లో చక్రాలతో కూడిన రోబో పోలీసు విధులను నిర్వహిస్తుండగా, ఇక్కడ దానికి భిన్నంగా నడిచే పోలీస్ రోబోకు హెచ్‌బోట్స్ రూపకల్పన చేసింది. ప్రపంచంలోనే రెండో పోలీస్ రోబోగా గుర్తింపు పొందనున్న దీన్ని పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసినట్టు రూపకర్తలు తెలిపారు. దశలవారీగా అన్ని ప్రాంతాల్లో రోబో సేవలు విస్తరించాలని భావిస్తున్నారు.

ఏపీలోని ఏడు ద్వీపాల్లో 7 పర్యాటక ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్ రాజధాని పరిధిలోని కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజీకి ఎగువన ఉన్న ఏడు ద్వీపాలను అభివృద్ధి చేసిన ఏడు పర్యాటక ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో నాలుగు ద్వీపాలు, రెండో దశలో మిగిలిన మూడు ద్వీపాలను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మొదట భవానీ ద్వీపాన్ని ఎకో పార్కుగా అభివృద్ధి చేయడానికి ఇటీవలే ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. అయితే దీన్ని మారిషస్ తరహాలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా మరింత మెరుగైన ప్రతిపాదనలు రూపొందించాలని ప్రభుత్వం కన్సల్టెన్సీలను కోరింది.

54 సర్వీసులతో టీఎస్ కాప్ యాప్ ఆవిష్కరణ

నేరాల నియంత్రణ నుంచి పరిశీలన, దర్యాప్తు, విచారణల తీరు దాకా అన్ని అంశాలూ అరచేతిలోనే ఇమిడిపోయేలా టీఎస్ కాప్ అందుబాటులోకి వచ్చింది. ప్రపంచ స్థాయి పోలీసింగ్‌కు తోడ్పడేలా రూపొందిన ఈ యాప్‌ను జనవరి 1న హైదరాబాద్‌లో డీజీపీ మహేందరరెడ్డి ఐపీఎస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. దీన్ని తొలుత పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్‌లో పరిశీలించగా.. పెట్రోలింగ్ సిబ్బంది, సెక్టార్ ఎస్సైలు, బ్లూకోల్ట్స్ సిబ్బందికి చాలా ఉపయోగపడింది. మంచి ఫలితాలను సాధించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకువచ్చారు. పోలీసు శాఖలోని దాదాపు 14 ప్రధాన విభాగాలు టీఎస్ కాప్ యాప్‌ను ఉపయోగించుకునేలా రూపొందించారు.

గుంటూరులో భారత ఆర్థిక సంఘం సదస్సు

భారత ఆర్థిక సంఘం (ఐఈఏ) శత వార్షిక సదస్సును రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ డిసెంబర్ 27న గుంటూరులో ప్రారంభించారు. ఈ సదస్సు డిసెంబర్ 30 వరకు జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ టీఎస్ నరసింహన్, సీఎం చంద్రబాబు నాయుడు, నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్ యూనస్ తదితరులు పాల్గొన్నారు.

హిజ్రాలకు ప్రత్యేక విధానం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిసెంబర్ 30న హిజ్రా (ట్రాన్స్‌జెండర్స్) కోసం ప్రత్యేక విధానం ప్రకటించింది. ఈ విధానంలో భాగంగా 18 ఏళ్లు పైబడిన హిజ్రాలకు రూ.1500 అందించనుంది.

జాతీయం

ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

తక్షణ ట్రిపుల్ తలాక్‌ను చట్ట వ్యతిరేకంగా గుర్తించి భర్తకు మూడేళ్ల జైలు శిక్ష విధించే ముస్లిం మహిళల (వివాహ హక్కుల పరిరక్షణ) బిల్లుకు డిసెంబర్ 28న లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. బిల్లును వ్యతిరేకిస్తూ పలు పక్షాల ఎంపీల ఆందోళనల మధ్యే... న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుపై చర్చ సందర్భంగా ఒవైసీ సహా పలువురు విపక్ష సభ్యులు సూచించిన సవరణలను తిరస్కరించిన అనంతరం లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందింది.

బిల్లులో ఏముంది..: ట్రిపుల్ తలాక్ చట్టంగా పేర్కొంటున్న ముస్లిం మహిళల (వివాహ హక్కుల పరిరక్షణ) బిల్లులో పలు కఠిన నిబంధనల్ని పొందుపరిచారు. చట్టాన్ని అతిక్రమించి ముస్లిం పురుషుడు తక్షణం అమల్లోకి వచ్చే విడాకుల కోసం భార్యకు ట్రిపుల్ తలాక్ చెబితే మూడేళ్ల జైలు శిక్షకు అవకాశం కల్పించారు. బిల్లు చట్టంగా మారితే కశ్మీర్ తప్ప దేశమంతటా అమల్లోకి వస్తుంది.

- రాతపూర్వకంగా లేక మొబైల్, ఈ-మెయిల్ వంటి ఎలక్ట్రానిక్ విధానంలో సహా ఏ రూపంలో చెప్పినా ట్రిపుల్ తలాక్ చెల్లదు. అలాగే చట్ట వ్యతిరేకంగా కూడా.
- బిల్లులో ట్రిపుల్ తలాక్‌ను కేసు పెట్టదగిన (కాగ్నిజబుల్), నాన్ బెయిల్‌బుల్ నేరంగా పేర్కొన్నారు. భార్యకు తలాక్ చెప్పిన భర్తకు జరిమానాతో సహా గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష విధించవచ్చు. బాధిత మహిళ తన కోసం.. పిల్లల కోసం భర్త మంచి జీవన భృతిని కోరే హక్కును బిల్లులో కల్పించారు. కేసును విచారించే ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జీవన భృతి మొత్తాన్ని నిర్ణయిస్తారు.
- మైనర్ పిల్లల్ని తన కస్టడీకి అప్పగించమని బాధిత మహిళ కోరే హక్కును బిల్లులో పొందుపరిచారు. పిల్లల కస్టడీపై మెజిస్ట్రేట్ నిర్ణయం తీసుకుంటారు.
- తక్షణం అమల్లోకి వచ్చే విడాకుల కోసం ముస్లిం పురుషుడు చెప్పే ట్రిపుల్ తలాక్ లేక ఇతర రూపాల్లో చెప్పే తలాక్ పద్ధతుల్ని బిల్లులో తలాక్‌గా నిర్వచించారు. ముస్లిం వ్యక్తిగత చట్టాలకు అనుగణంగా ట్రిపుల్ తలాక్‌ను ఆచరిస్తున్నారు. దాని ప్రకారం.. ముస్లిం పురుషుడు తన భార్యకు అప్పటికప్పుడు మూడుసార్లు తలాక్ చెబితే తక్షణం విడాకులు మంజూరవుతాయి.

సుప్రీంకోర్టు ఏం చెప్పింది..

ట్రిపుల్ తలాక్ ద్వారా అప్పటికప్పుడు ముస్లిం పురుషుడు తన భార్యకు విడాకులు ఇవ్వడం చట్ట వ్యతిరేకం. రాజ్యాంగ విరుద్ధమని 2017 ఆగస్టు 22న సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ట్రిపుల్ తలాక్ ఖురాన్‌కు వ్యతిరేకమని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ధర్మాసనంలోని జస్టిస్ జోసెఫ్ కురియన్, జస్టిస్ నారిమన్, జస్టిస్ లలిత్‌లు ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించగా.. జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు మాత్రం ట్రిపుల్ తలాక్‌ను షరియా చట్టాలు ఆమోదిస్తున్నందున.. అది మత స్వేచ్ఛను ప్రసాదిస్తున్న ఆర్టికల్ 25 కిందకు వస్తుందని పేర్కొన్నారు. చివరకు 3-2 తేడాతో ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

భారత సైన్యంలో ఒంటెలు



చైనా అక్రమ చొరబాట్లకు అడ్డుకట్ట వేసేందుకు భారత సైన్యం ఒంటెల సేవలను ఉపయోగించుకోబోతోంది. లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి చొరబాట్లను నిరోధించేందుకు ఒంటెలను మోహరించాలని భారత సైన్యం నిర్ణయించింది. సరిహద్దుల్లో గస్తీ తిరగడంతోపాటు, పెద్ద ఎత్తున ఆయుధాలు, ఇతర వస్తువులను రవాణా చేసేందుకు వీటిని ఉపయోగించుకోబోతోంది. రెండు మూపురాలు ఉన్న ఒంటెలు సుమారు 180 నుంచి 220 కేజీల బరువును మోస్తాయి. ఈ ఒంటెలు రెండు గంటల సమయంలో సుమారు 15 కి.మీ. ప్రయాణిస్తాయి. ప్రస్తుతం మన సైన్యం కంచర గాడిదలు, గుర్రాలను ఉపయోగించుకుంటోంది. రెండు మూపురాలు ఉండే ఒంటెలు లడఖ్‌లోని నూబ్రా లోయలో మాత్రమే కనిపిస్తాయి. ప్రయోగాత్మక ప్రాజెక్టు సఫలమైతే ఒకే మూపురం గల ఒంటెలకు కూడా శిక్షణ ఇస్తారని తెలుస్తోంది.

ట్విటర్‌లో టాప్ మన్‌కీ బాత్

ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విటర్‌లో మన్‌కీబాత్ కార్యక్రమం హ్యాష్‌ట్యాగ్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని ట్విటర్ డిసెంబర్ 28న అధికారికంగా వెల్లడించింది. ఈ ఏడాది అత్యధికంగా ఏయే అంశాలకు సంబంధించిన విషయాల గురించి నెటిజన్లు చర్చించారనేది వెల్లడించింది. ప్రతినెలా చివరి ఆదివారం ఆలిండియా రేడియోలో ప్రసారమయ్యే మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం ట్విటర్‌లో ట్రెండింగ్‌లో ఉంది. దీనిపై మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ హ్యాష్‌ట్యాగ్ మన్‌కీ బాత్ అని చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. హ్యాష్‌ట్యాగ్ జల్లికట్టు, జీఎస్టీ (వస్తు, సేవల పన్ను), ముంబై వరదలు, ట్రిపుల్ తలాక్ ఈ ఏడాది ట్విటర్ టాప్ ట్రెండింగ్‌గా నిలిచాయి.

లోక్‌సభకు మెడికల్ కమిషన్ బిల్లు

కీలకమైన నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) బిల్లును ప్రభుత్వం డిసెంబర్ 29న లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వైద్యవిద్యలో మరింత పారదర్శకత కోసం ఉద్దేశించిన ఈ బిల్లు చట్ట రూపం దాలిస్తే ప్రస్తుతం ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఏ) స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ వస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి జెపీ నడ్డా చెప్పారు. వైద్య విద్య విభాగంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయంటూ పలు ఫిర్యాదులు వస్తుండటంతో ఈ మేరకు సంస్కరణలను చేపట్టినట్టు ఆయన తెలిపారు.

బిల్లులోని ముఖ్యాంశాలు

- నేషనల్ మెడికల్ కమిషన్‌కు చైర్మన్‌తోపాటు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.
- ఈ బిల్లు ద్వారా గ్రాడ్యుయేషన్ వైద్య విద్యకు ఒక బోర్డు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యకు మరో బోర్డు, వైద్యవిద్యా సంస్థల గుర్తింపు, సమీక్షకు ఒక బోర్డు, వైద్యుల రిజిస్ట్రేషన్ బోర్డు ఏర్పాటవుతాయి.
- వైద్య కళాశాలలు పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించుకునేందుకు, సీట్లను పెంచుకునేందుకు ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఇకపై ఉండదు.
- వైద్య విద్యలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశపరీక్షకు నిర్వహిస్తారు.
- పీజీ చేసినవారు ప్రాక్టీస్ చేసుకోవాలంటే ప్రత్యేక పరీక్ష రాయాల్సి ఉంటుంది.

క్రీడలు

వరల్డ్ ర్యాపిడ్ చెప్ చాంసియయన్‌షిప్ ఆనంద్ కైవసం

భారత గ్రాండ్ మాస్టర్, చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ వరల్డ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. రియాద్ (సౌదీ అరేబియా)లో జరిగిన ఈ చాంపియన్‌షిప్‌లో ఆనంద్ 10.5 పాయింట్లతో వ్లాదిమర్ ఫెడసేవ్ (రష్యా)తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. దీంతో విజేతను నిర్ణయించడానికి ఇరువరి మధ్య రెండు ట్రైబ్రేక్ మ్యాచ్‌లు నిర్వహించగా ఆనంద్ గెలిచాడు. దీంతో టైటిల్ ఆనంద్ వశమైంది.

వరల్డ్ బ్లిట్జ్ చెస్ టోర్నీలో ఆనంద్‌కు కాంస్యం

వరల్డ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత, భారత గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్.. బ్లిట్జ్ చెస్ టోర్నీలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకున్నాడు.

రంజీ ట్రోఫీ కైవసం చేసుకున్న విదర్భ

రంజీ ట్రోఫీ చరిత్రలో విదర్భ జట్టు సంచలనం సృష్టించింది. మేటి జట్లను ఓడించి రంజీ ట్రోఫీ = 2017 విజేతగా నిలిచింది. మధ్యప్రదేశ్ (ఇండోర్)లో హోల్కర్ స్టేడియంలో జనవరి 1 ముగిసిన ఫైనల్లో విదర్భ 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు చాంపియన్‌గా నిలిచిన ఢిల్లీపై ఘన విజయం సాధించింది. హ్యాట్రిక్‌తోసహా 8 వికెట్లు తీసిన గుర్బానీకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. రంజీ ట్రోఫీ గెలిచిన విదర్భ జట్టుకు ఆ రాష్ట్ర క్రికెట్ సంఘం రూ.5 కోట్ల నజరానా ప్రకటించింది.

వార్తల్లో వ్యక్తులు

రాజకీయాల్లోకి రజనీకాంత్

ప్రముఖ సినీ నటుడు రజనీకాంత్ ఎట్టకేలకు రాజకీయ ప్రవేశంపై ప్రకటన చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభిమానుల కలలను నిజం చేస్తూ రాజకీయాల్లోకి వస్తున్నట్టు డిసెంబర్ 31న ప్రకటించారు. తమిళనాడులో రాజకీయాలు అథమ స్థాయికి చేరుకున్నాయని, ఈ క్రమంలో ఒక మంచి రాజకీయ వేదిక ద్వారా ఆ లోటును భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

డిప్యూటీ ఎస్ఎస్ఏ రాజిందర్ ఖన్నా

రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్ (రా).. మాజీ చీఫ్ రాజిందర్ ఖన్నా డిప్యూటీ జాతీయ భద్రతా సలహాదారుగా నియమితులయ్యారు. 2017 ఆగస్టులో అరవింద్ గుప్తా పదవీ కాలం ముగిసినప్పటి నుంచి ఈ పదవి ఖాళీగా ఉంటోంది. ఖన్నాకు పాకిస్తాన్ వ్యవహారాలు, ఇస్లాం ఉగ్రవాదంపై పూర్తి అవగాహన ఉంది. కాంట్రాక్ట్ పద్ధతిని ఖన్నా నియామకానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని నియామకాల కమిటీ పచ్చజెండా ఊపినట్టు సిబ్బంది వ్యవహారాల శాఖ పేర్కొంది.

విదేశాంగ కార్యదర్శిగా విజయ్ గోఖలే

సీనియర్ దౌత్యవేత్త విజయ్ గోఖలే భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా జనవరి 1న నియమితులయ్యారు. ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగుతారు.

అంబేద్కర్ యువజన నూతన కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్ల టౌన్,మనం న్యూస్ః సిరిసిల్ల మండలంలోని పెద్దబోనాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యవర్గంలో అధ్యక్షునిగా పంగ లక్ష్మణ్,ఉపాధ్యక్షునిగా కోలపురం దేవరాజ్,క్యాషియర్‌గా గాధపక లింగయ్య,కార్యదర్శి పంగ రామస్వామి,ఆర్గనైజింగ్ నెదురి రాజమల్లును ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గోన్నారు.

బైక్-లారీ ఢీ : ఒకరు మృతి



పెద్దపల్లి,మనం న్యూస్ః పెద్దపల్లి సమీపంలోని బందంపల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పన్నపేట గ్రామానికి చెందిన పెరుగు తిరుపతి(28) మృతి చెందాడు.తన టివిఎస్ ఎక్సెల్‌పై పెద్దపల్లికి వచ్చి వాహనంలో పెట్రోల్ పోసుకొని తిరిగి వెలుతుండగా లారీ ఢీకొట్టడంతో తిరుపతి అక్కడి కక్కడే మరణించాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఐకి వినతి



ఎస్ఐకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మల్లాపూర్, జనవరి 05, మనం న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జామా మసీదులో చొరపడి మత గ్రంధాలను తగలబెట్టిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఎస్ఐ సతీష్‌కు శుక్రవారం ముస్లీం మతపెద్దలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎంఎ సత్తార్, ఇమామ్, మహ్మద్ ఖాన్, మహబూబ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీర్‌పూర్ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో వేలం పాటలు

బీర్‌పూర్, జనవరి 05(మనం న్యూస్)ః మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బీర్‌పూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలలో విక్రయించే పూజా సామాగ్రి హక్కుల కోసం వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మెన్ వంగపెల్లి చంద్రశేఖర్‌రావు, ఈఓ శ్రీనివాస్‌లు సంయుక్తంగా పేర్కొన్నారు. స్వామివారి ఆలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు ప్రారంభమైయ్యే వేలంలో పాట దారులు సకాలంలో హాజరు కావాలన్నారు.ఈ వేలం పాటలు కొబ్బరి కాయలు, పట్టెనామాలు, కోర మీసాలు, లడ్డు పులిహోర,వాహనాల పార్కింగ్, తల నీలాలు, కొబ్బరి చిప్పలు తదితరాల విక్రయాల హక్కులకోసం నిర్వహిస్తున్నట్లు వారు ఈసందర్భంగా పేర్కొన్నారు.

మాకు ఎత్తిపోతల పథకం కావాలి

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః మాకు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండలంలోని మంగంపేట గ్రామానికి చెందిన రైతులు రోడెక్కారు.శుక్రవారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి,రీలే నిరహార దీక్ష చేపట్టారు.గంగారం హుస్సేన్‌మియా వాగునుండి రాయపేట గ్రామం ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఐడిసి చెర్మెన్ ఈద శంకర్‌రెడ్డి మాగ్రామ హుస్సేన్ మియా వాగు సమిపాన ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.హుస్సేన్‌మియా వాగునుండి నల్లచెరువు వరకు ఎత్తిపోతల పథకం వరకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ అమీషపర్విన్,కలీమొద్దిన్,మాజీ ఎంపీపీ బొంగొని శ్రీనివాస్‌గౌడ్,నాయకులు మంద రాజేందర్,తిరుమల రాజేందర్,పారుపల్లి గణపతి,వడారిపురం ఆనందం,బుర్ర తిరుపతి,బుర్ర కొంరయ్య,బుర్ర శ్రీనివాస్,బుర్ర శ్రీలత,మల్లమ్మ,లక్ష్మి,గ్రామస్తులు పాల్గోన్నారు.



కాల్వశ్రీరాంపూర్

ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు



ఎలిగేడు,మనం న్యూస్ః ఎలిగేడులో పిఎమ్‌జీ,డిఐఎస్‌హచ్‌ఎ ప్రదానమంత్రి గ్రామీణా ఇండియా సాక్షరత్ అభియాన్ పథకం ద్వారా గ్రామాల్లో నివసించే 14సంవత్సరాల వయస్సు నుండి 60సంవత్సరాల వయస్సు మధ్యగల వ్యక్తులు అందరు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్దేశ్యంతో దేశ ప్రభుత్వం ఉచితంగా కంప్యూటర్ శిక్షణా కార్యక్రమలు నిర్వహిస్తుంది.ఇందులో బాగంగా ఎలిగేడు గ్రామ పంచాయితి పరిదిలో ఉచిత కంప్యూటర్ తరగతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నిర్వహించుచున్నారు.14 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్నవారు తమ మొక్క ఆధార్ కార్డుని తీసుకొనివచ్చి నమోదు చేసుకొవాలని సిఎస్‌సి ఆపరేటర్ కొట్టే శ్రీనివాస్ తెలియజేశారు.ఇందులో ఆపరేటర్ కొట్టే శ్రీనివాస్.మేనేజర్ సంకిని రాజేశ్వర్‌రావు,ఎల్లంకి కవిత పాల్గోన్నారు.కవిత మాట్లాడుతూ ప్రజలు ఈఆవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని తెలియజేశారు.

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

ఇల్లందకుంట – మనంన్యూస్ (జనవరి 5)ః మండలంలోని మర్రివానిపల్లి గ్రామానికి చెందిన జువ్వాజి శంకర్‌రావు ఇల్లు శుక్రవారం ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూ ్కట్ తో ఇల్లు దగ్ధం కాగా విలువైన సామాగ్రి తో పాటు భూమి దస్త్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఒకే సారి





మంటలు చెలరేగగా ప్రక్కనున్న 4 ట్రాక్టర్ ల గడ్డివాము కూడా పూర్తిగా దగ్ధమయిందని శంకర్‌రావు బోరున విలపించాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన తాహసీల్దార్ రమేష్ సుమారుగా 96వేల రూపాయల ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు.

ఎమ్మెల్యే స్వగృహంలో గణపతి హోమం

మెట్‌పల్లి, జనవరి 05, మనం న్యూస్: ధనుర్మాసం సందర్బంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు స్వగృహంలో పురోహితులు బాలకిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సరోజన దంపతులు పాల్గొని హోమం చేశారు. కాగా గురువారం రాత్రి ఎమ్మెల్యే స్వగృహంలో సహస్ర నామాల పారాయణ కార్యక్రమం జరిగింది. కాగా ఇందులో మెట్‌పల్లి వికాస తరంగిణి భక్తులు పాల్గొని భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మార్గం గంగాధర్, నాయకులు కోట బుచ్చిగంగాధర్, మంత్రి అంజయ్య, శ్రీనివాస్, గజం రవి, ఆనంద్ గౌడ్, పిప్పెర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గణపతి హోమం చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

గౌడ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు

- ఎంపికి కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



మిరుదొడ్డి, జనవరి 5, మనం న్యూస్ః మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు ఎంపి నిధుల కింద మంజూరు చేసినందుకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి భూంపల్లి గౌడసంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ గౌడ కులస్థులకు గౌడ సంఘం లేదని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో సానుకూలంగా స్పందించి తమకు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎల్లప్పుడూ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాపాని సంగాగౌడ్, బొమ్మ నారాగౌడ్, రాజాగౌడ్, బాలాగౌడ్, యాదాగౌడ్, దోమకొండ యాదాగౌడ్, యాదగిరితోపాటు గౌడసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలతోనే గ్రామాల అభివృద్ధి




టిలింగం పల్లిలో గ్రామ సభ



గజ్వాడలో గ్రామ సభ

రేగోడ్ , జనవరి 5 , మనం న్యూస్ ః రేగోడ్ మండల పరిధిలోని గజ్వాడ , టిలింగం పల్లి గ్రామాలలో సర్పంచ్‌లు కిషన్ , సుమంత అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సభలతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.గ్రామ సభలో మరుగుదొడ్ల నిర్మాణాలపై , గ్రామ అభివృద్ధిపై చర్చించడం జరిగిందన్నారు.మరుగుదొడ్లు నిర్మించుకున్న వారు వాటిని వాడుకంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రాములు , మౌనిక పాల్గొన్నారు.

పరికిబండలో గ్రామ సభ



గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

తూప్రాన్ , జనవరి 5 , మనం న్యూస్ ః మనోహరబాద్ మండల పరిధిలో ని పరికిబండ గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు.సర్పంచ్ అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో బహిరంగ మల విసర్జన నిషేదం , వ్యక్తి గత మరుగుదొడ్లు వాడుకోవాలని తీర్మానించారు.కాగ గ్రామంలోని నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి , ఉప సర్పంచ్ వెంకటేశ్ , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్ , నాయకులు శ్రీనివాస్ , నర్సింలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

మనం చేసిన మంచి పనులే మనల్నీ ఆదర్శంగా తీర్చిదిద్దుతాయి

- డీఆర్‌డీఓ పీడీ యేగొండ స్వామిగౌడ్

సిద్దిపేట రూరల్, జనవరి 5, మనం న్యూస్ః మనం చేసిన మంచి పనులే మనలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాయని డిఆర్‌డిఓ పిడి యేగొండ స్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పుల్లూరులో స్వేరోస్ ఇంటర్నేషనల్ సిద్దిపేటజిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి అంటరానితనం, బాల్యవివాహాల రద్దు, శిరోముండనం, స్త్రీలపై పురుషాధిక్యంపై పోరాడిన మహా యోధురాలు అన్నారు. అనంతరం గ్రామ ఎంపిటిసి సంతోషి, ఉపాధ్యాయురాలు స్వరూప, సుజాత, ఏఎన్‌ఎం సునీత, అంగన్‌వాడి టీచర్ పద్మలను సన్మానించారు. పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ సరోజనా ఆంజనేయులు, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా ఉపాధ్యక్షులు మంద జనార్ధన్, జిల్లా కమిటీ సభ్యుడు సుంచు గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కవిత, గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రకటనలకే పరిమితమైన రాష్ట్ర ప్రభుత్వం

- కాంగ్రెస్ హయాంలోనే 80% ప్రాజెక్టులు పూర్తి
- యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నై భూపాల్‌గౌడ్



చెన్నై భూపాల్‌గౌడ్

మిరుదొడ్డి, జనవరి 5, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నై భూపాల్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికే హామీలు ఇస్తున్నారని మండి పడ్డారు. కేసీఆర్ కొత్తగా ప్రారంభోత్సవం చేసిన జైపూర్ భూపాలపల్లి, పులిచింతల, జూరాల ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సుమారు 80–90 శాతం పూర్తయ్యాయన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతన్నలకు 24 గంటల కరెంటు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతన్నలకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత, పావలా వడ్డీ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందన్నారు.

టీఆర్ఎస్ పార్టీని విమర్శించే హక్కు మాజీ మంత్రికి లేదు

- స్వార్థపూరిత రాజకీయాలు మానుకోవాలి
- ఏఎంసి చైర్మన్ నంట బాపురెడ్డి



టీఆర్ఎస్ నాయకులతో ఏఎంసీ చైర్మన్ నంట బాపురెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న నంట బాపురెడ్డి

మిరుదొడ్డి, జనవరి 5, మనం న్యూస్ః టీఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు మాజీ మంత్రి ముత్యంరెడ్డికి లేదని ఏఎంసి చైర్మన్ నంట బాపురెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల టీఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొమ్మాట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మిరుదొడ్డి మండలంలో ఉన్న గ్రామాలను తన మండలమైన తొగుటలో మిరుదొడ్డి గ్రామాలను విలీనం చేసి అభివృద్ధి చేసుకున్నాడన్నారు. ముత్యంరెడ్డి స్వార్థ పూరిత రాజకీయాలు మానుకొని ప్రజలకు సేవ చేసే చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకే చేరవేయాలి తప్ప పలకరింపు పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసి గొట్టం బైరయ్య, టీఆర్ఎస్ నాయకులు సిరినేని వెంకటయ్య, గొల్ల రాములు, సిద్దాల సత్తయ్య, గొట్టం స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

చిల్వర్ గ్రామంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం

- గ్రామ సర్పంచ్ లక్ష్మీ అంజాగౌడ్

అల్లాదుర్గం.జనవరి5.మనంన్యూస్ : చిల్వర్ గ్రామంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు తోడ్పడినట్లు గ్రామ సర్పంచ్ లక్ష్మీ అంజాగౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు, స్వచ్ఛభారత్ లో భాగంగా గ్రామంలో ఇంటింట నిర్మించిన మరుగుదొడ్లను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, దీంతో గ్రామంలో సంపూర్ణ పారిశుధ్య నిర్మూలన జరుగుతుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో ప్రజలు సహకరించి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లను నిర్మించుకోవటం హర్షదాయకమన్నరు. అనంతరం ప్రజలతో మాట్లాడుతు, గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల పై ప్రణాళికలను రూపొందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సమియోద్దీన్, ఎంపీటీసీ సభ్యురాలు బాలమణి, పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింహ్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు సాయిబాబ, కుమ్మరి రాములు తధితరులు పాల్గొన్నారు.



చిల్వర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహిస్తున్న అధికారులు

వీఆర్ఏలపై దాడులు దారుణం

- **తహసీల్దార్ కార్యాలయంలో వినతి**



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

రేగోడ్ , జనవరి 5 , మనం న్యూస్ ః విఆర్ఎలపై దాడులు చేయడం దారుణమని విఆర్ఎలు అమృత్ , యేసయ్య, ప్రకాష్లు అన్నారు.ధుక్రవారం మండల కేంద్రమైన రేగోడ్లోని తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టేంట్ శాంతన్కు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కారేగాంలో విఆర్ఎ బోయిని సాయిలును దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తు దాడి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి నేర శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెంటయ్య , అంజయ్య , రాములు ,శ్రీను , రాములు , సంగమ్మ, లింగం తదితరులు పాల్గోన్నారు.

మొక్కలను కాపాడడమే లక్ష్యం

- **ఎంపీడీఓ వామన రావు**



కొల్చారంలో మొక్కలకు నీటిని పోస్తున్న దృశ్యం

కొల్చారం , జనవరి 5 , మనం న్యూస్ ః నాటిన మొక్కలను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని మండల అభివృద్ధి అధికారి వామన రావు స్పష్టం చేశారు.శుక్రవారం గ్రీన్ డె ను పురస్కరించుకుని హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పోస్తు మండల కాంప్లేక్స్లోని మొక్కలను రక్షించడానికి వారంలో ఓ సారి నీటిని పెడుతున్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించి కాలుష్యాన్ని నివారించుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరిండేంట్ గణేష్ రెడ్డి , సంతోష్ రెడ్డిలు ఉన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి


- **13 గొర్రెలు మృతి**



కుక్కల దాడిలో మృతిచెందిన గొర్రెలు

మిరుదొడ్డి, జనవరి 5, మనం న్యూస్ః గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజులాగానే గొర్రెల మందను ఇంటి దగ్గర ఉన్న గొర్రెల పాకలో తోలడంతో కుక్కలు గొర్రెల మందపై దాడి చేసాయి. బాధితుడు చెత్రి మహంకాళి, చెత్రి కొంరయ్య, జిగిరి దుర్గయ్య బోరున విలపిస్తూ తమకున్న గొర్రెలలో సుమారు మహంకాళికి చెందిన 7 గొర్రెలు, కొంరయ్యకు చెందిన 3 గొర్రెలు, దుర్గయ్యకు చెందిన 3 గొర్రెలు కుక్కల దాడిలో మృతిచెందాయన్నారు. బాధితులను ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడి ఎన్నిక



మణికొండ భస్వరాజ్



నియామక పత్రాన్ని అందుకుంటున్న భస్వరాజ్

జహీరాబాద్ రూరల్, జనవరి 05, మనం న్యూస్ః తెలంగాణ ప్రయివేటు ఉద్యోగుల సంఘం జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా మణికొండ భస్వరాజ్ ఎన్నికయ్యారు. ప్రధాక కార్యదర్శిగా ఎ. అనిల్కుమార్ను నియమించారు. జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యం.ఉపేంద్రచారి హాజరై జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన మణికొండ భస్వరాజ్కు నియామక పత్రాని అంద జేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రయివేటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించేందుకు సంఘం ముం దుడాలని, ముందుండి పోరాడలని సూచించారు. అధికారులతో, ప్రజా ప్రతినిధులతో ప్రయివేటు ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతే వారు సంఘం దృష్టికి తీసు కురా వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కె.పాష, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, నాయకులు దామోదర్ నాయక్, అనంత చారి, అరుణ్ గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్తో తొక్కించి, వీఆర్ఏను చంపిన దుండగులను శిక్షించాలి

- **వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**



కొల్చారంలో తహశీల్దార్కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం



వెల్దుర్తిలో తహసీల్దార్కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

కొల్చారం , వెల్దుర్తి , జనవరి 5 , మనం న్యూస్ ః కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కారేగాం గ్రామంలో ఇసుక మాఫియా కాంట్రాక్టర్ విఆర్ఎపై ట్రాక్టర్ ఎక్కించి చంపిన యజమానిని , డ్రైవర్ను చట్ట పరంగా చర్యలు తీసుకుని శిక్షించాలని విఆర్ఎల సంఘం రెవేన్యు మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ , విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు తిక్కల పోచయ్యలు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు కొల్చారం , వెల్దుర్తి మండలాల తహశీల్దారులకు వినతి పత్రాలు సమర్పించారు.భాదిత కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించాలని కోరారు.విధి నిర్వాహణలో ఉండి అక్రమ ఇసుక ట్రాక్టరును అడ్డుకోగ ట్రాక్టర్ ఎక్కించి చంపిన కారకులపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించి భాదితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.కొల్చారం మండల అధ్యక్షులు అబ్బాస్ ,ఉపాధ్యాక్షులు రాజు , పాపయ్య , సత్తయ్య, అంజయ్య , శేఖర్ , లక్ష్మన్ , వెల్దుర్తి మండల అధ్యక్షులు బాలయ్య , ఉపాధ్యాక్షులు నర్సింలు , ప్రధాన కార్యదర్శి బాలు , కార్యదర్శి భిక్షపతి , అశోక్ , శ్రీను , మల్లేశ్ , వెంకట్ , రామకిష్టయ్య , అంజయ్య , నరేష్ , బాగులు , సావిత్రి , నర్సమ్మ లు ఉన్నారు.

గొల్లకుర్మలకు ఎస్ఎన్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలి

- **ఫిబ్రవరి 25న గొల్లకుర్మల బహిరంగ సభ**
- **గొల్లకుర్మ నవ నిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్**



కరపత్రం ఆవిష్కరిస్తున్న దాసరి నగేష్

మిరుదొడ్డి, జనవరి 5, మనం న్యూస్ః గొల్లకుర్మలకు ఎస్ఎన్టి రిజర్వేషన్ పునరుద్దరించాలని గొల్లకుర్మ నవ నిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గొల్లకుర్మలతో కలిసి ఎస్ఎన్టి రిజర్వేషన్ పునరుద్ధరించుటకై ఫిబ్రవరి 25న హైదరాబాద్లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధసంచార జాతులను అధునాతన జాతులు ఆరు నెల లుఅడివిలోనే గొర్రెలను కాసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. 1955 నుండి 1971 వరకు ఉన్నటువంటి రిజర్వేషన్ను మళ్ళీ పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రంలోని గొల్లకుర్మలు ఫిబ్రవరి 25న హైదరాబాద్లోని సరూర్నగర్ స్టేడియ ంలో మధ్యాహ్నం 2 గంటలకు ఎస్ఎన్టిట రిజర్వేషన్ పునరుద్ధరించాలని డి మాండ్ చేస్తూ నిర్వహించే గొల్లకుర్మల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జాప దేవయ్య, మిరుదొడ్డి మండల నాయకులు మొగుల్ల మల్లేష్ యాదవ్, గొల్ల రాములు, చీమల రాములు, రాజు, స్వామి, సత్తయ్య, గోపి, ప్రకాష్, స్వామి, ప్రసాద్తోపాటు పాల్గొన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- **రూరల్ సోషల్ డెవలప్మెంట్ వ్యవస్థాపకులు**

పల్లెటూరి ప్రసాద్



మాట్లాడుతున్న దళితసంఘం నాయకులు

మిరుదొడ్డి, జనవరి 5, మనం న్యూస్ః దేశంలో దళితులపై జరుగుతున్న దా డులను అరికట్టాలని రూరల్ సోషల్ డెవలప్మెంట్ వ్యవస్థాపకులు పల్లెటూరి ప్ర సాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బిజేపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై తరుచూ దా డులు జరుగుతున్నాయన్నారు. బీహార్ రాష్ట్రంలో దళితులతో అరాచకంగా ప్రవ ర్తించిన బిజేపి నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డి మాండ్ చేశారు. ఇప్పటికైనా దళితులు చైతన్యవంతమై రాజ్యాధికారం వైపు అడు గులు వేయాలన్నారు. ఈ సమావేశంలో బోడెల్లి యెల్లం, సుంచు ముత్యాలు, గుండిగారి మల్లేశంతోపాటు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలే : ఎమ్మెల్యే

• అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి • సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్ చెరున్యూస్ (05 మనం న్యూస్) : అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, ప్రభుత్వ ప్రతిష్టను పెంచడంతో పాటు ప్రజలకు విశ్వాసం కల్పించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు ఎంపిపి కార్యాలయ సమావేశం మందిరంలో జిహెచ్ఎమ్సి, ఆర్ అండ్ బి, విద్యుత్, విద్యాశాఖ, పంచాయితి రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న, జరగనున్న పనులపై సమీక్ష నిర్వహించారు. ఇంటింటికి నల్లా ఇచ్చే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరికి నల్లా కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించారు. పట్టణాలలోని కాలనీలలో డెబ్రీస్ తొలగించడంలో శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే చెత్తను తొలగించాలని చెప్పారు. మధ్యాహ్నం వరకు కూడా పారిశుధ్య సిబ్బంది పట్టణాలలో చెత్తను తొలగించడం లేదని సంబంధిత శాఖ అధికారులు సిబ్బందితో సకాలంలో పనిచేయించాలని అన్నారు. రామచంద్రాపురం మండలం కొల్లూరు పరిధిలోని సమిష్టి ఇంటర్నేషనల్ స్కూల్లో ఈ నెల 10 నుండి 13 వరకు జరగబోయే 63వ జాతీయ స్థాయి పాఠశాల కరాటే పోటీలు జరగనున్నదని, ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ఈ కార్యక్రమానికి తరలించాలని విద్యాశాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. తద్వారా పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి పెంచవచ్చన్నారు. రోడ్డుకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంబాలను తొలగించడంతో పాటు కిందకి జారిన విద్యుత్ తీగలను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు అధికారులు జవాబుదారితనంగా పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. జలమండలి అధికారులపై ప్రజలను నుండి తమకు ఫిర్యాదులు అందుతున్నాయని, తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎమ్సి డిప్యూటి కమీషనర్ భోజరాజు, తహసిల్దార్లు గిరి, మహిపాల్ రెడ్డి, శివకుమార్, గోపాల్, జల మండలి జిఎమ్ వినోద్, పటాన్చెరు ఏఈ శివ కువార్, రామచంద్రాపురం ఏఈ జనార్ధన్, ఆర్ అండ్ బి డిప్యూటి ఈఈ శ్రావాణ్, పిఆర్ డిప్యూటి ఈఈ అంజన్, ఏఈలు మల్లేషం, వెంకట్ రెడ్డి, భాస్కర్, జిహెచ్ఎమ్సి ఎలక్ట్రికల్ శాఖ ఈఈ సంజీవ్, డిప్యూటి ఈఈ నాగరాజు, హార్టి కల్చర్ డిపార్ట్మెంట్ డివిజన్ అధికారి విక్రమ్, ఐలేషే, శానిటేషన్ అధికారి గోపాల్, టిపిఓ రాజేశ్వర్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు వెంకట రమణ, జ్యోతి, కృష్ణవేణి, శేఖర్, ఎమ్ఈఓలు ప్రకాష్, పిపి.రాథోడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పాల్గోన్న అధికారులు

పటాన్ చెరులో ఎమ్మెల్యే పర్యటన

• పలు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే • పనుల్లో నాణ్యత ఉండాలని ఆదేశాలువేగంగా • అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే



పటాన్ చెరు న్యూస్ (05 మనం న్యూస్) : పటాన్చెరు పట్టణంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పర్యటించారు. పట్టణ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. శాంతి నగర్ కాలనీలోని ఇక్రిసాట్ ఫెన్సింగ్ నుండి సాకీ చెరువు వరకు నిర్మాణంలో ఉన్న బాక్స్ డ్రెయిన్ పనులకు ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం చిన్న మసీదు నుండి జే.పి.కాలనీలోని వాణి హైస్కూల్ వరకు నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే పరిశీలించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాకర్టర్లకు ఆయన సూచించారు.అనంతరం ఆయన పట్టణంలో ఉన్న పద్మశాలి భవనం వద్ద బోరు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజమల్లయ్య, ఉపాధ్యక్షుడు రఘురాములు, ప్రధాన కార్యదర్శి కంకర శ్రీనివాస్, సంఘం నాయకులు ప్రకాష్, ప్రసాద్, నాచగిరి శాంతి నగర్ కాలనీ సొసైటీ అధ్యక్షులు టప్ప కుమార్, బాలేష్, సాయిబాబా పాల్గొన్నారు.

ఇదేమి చోద్యం మంత్రిగారూ – వైసీపీ

. మిషన్ భగీరథతో రోడ్లు ధ్వంసం . పట్టించుకోని అధికారులు పాలకులు

. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సబ్ కాంట్రాక్టర్లు . ధ్వసం చేసిన రోడ్లను పునర్ నిర్మించాలని డిమాండ్



విలేకర్లతో మాట్లాడుతున్న వైసిపి నేతలు

పటాన్ చెరున్యూస్ (05 మనం న్యూస్) :పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్ డివిజన్ను నేటి పాలకులు అస్థవ్యస్థంగా మార్చారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆరోపించారు. భారతినగర్లో పర్యటించిన ఆయన అక్కడి రోడ్ల దుస్థితిని పరిశీలించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లను చూసిన ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతి నగర్ డివిజన్ గత 30ఏళ్లుగా అభివృద్ధి చెందిన ప్రాంతమని తెలిపారు. 30ఏళ్ల నుంచే ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతి ఉన్నాయని, అయితే 2014లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత మిషన్ భగీరథ పేరుతో రోడ్లను నాశనం చేసిందని ఆరోపించారు. మిషన్ భగీరథ పనులను ఎల్ అండ్ టి కంపెనీకి అప్పజెప్పారని, అయితే ఆ కంపెనీ సబ్కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పడంతో పనులు నాశిరకంగా జరగడంతోపాటూ, రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని ఆగ్రహించారు. మిషన్ భగీరథ కోసం తవ్విన రోడ్లను తిరిగి పూడ్చడంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీని కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ వల్ల ప్రజలు పడుతున్న బాధలను తొలగించాలని, తవ్విన రోడ్లను తిరిగి నిర్మించాలని డిమాండ్ చేశారు. భారతి నగర్ డివిజన్ పర్యటనకు వస్తున్న మంత్రి హరీశ్రావు, మిషన్ భగీరథ వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను కూడా గుర్తించి, ఇందుకు కారణమైన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ చెక్కులు పంపిణీ

15వేలు అందించిన ఎమ్మెల్యే



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

పటాన్ చెరున్యూస్ (05 మనం న్యూస్) : పటాన్ చెరులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, సీఎం రీలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. శ్రీనగర్ కాలనీకి చెందిన నిరుపేదరాలు రమాదేవి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తన ఆరోగ్యం కుదుట పడేందుకు ఆమె సీఎం సహాయ నిధిని ఆశ్రయించింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సీఎం సహాయ నిధి నుంచి రమాదేవి కుటుంబానికి 15వేల రూపాయలు మంజూరు చేయించారు. ఆ మంజూరైన మొత్తాన్ని రమాదేవి భర్తకు అందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణాలో పేదల సంక్షేమ ప్రభుత్వం ఏర్పడిందని, నిరుపేదలకు అండగా నిలస్తుందని తెలిపారు. సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరమని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సరోజినమ్మ గుట్టను సందర్శించిన ఎమ్మెల్యే



రామచంద్రాపురం న్యూస్ (05 మనం న్యూస్) : రామచంద్రాపురం మండలం వెలిమెల గ్రామ పంచాయితి పరిధిలోని సరోజినమ్మ గుట్టను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. గుట్టపై ఉన్న శివాలయం వద్ద జాతర ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరోజినమ్మ గుట్ట ఎంతో మహిమగలిగినదని, ఇక్కడ ప్రతి ఏటా జాతర ఘనంగా నిర్వహిస్తుండటం సంతోషకరమని తెలిపారు. త్వరలోనే గుట్టపై మల్లన్న గుడి నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాలకంటి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ బూరుగడ్డ పుష్ప నాగేష్, ఇంఛార్జి సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఆత్మకమిటీ ఛైర్మెన్ గడీల కుమార్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు బూరుగడ్డ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్ల గ్రామంలో భూమిని ఆక్రమించిన మాజీ సర్పంచ్



జిన్నారం న్యూస్ (05 మనం న్యూస్): జిన్నారం మండలం ఊట్ల గ్రామానికి చెందిన ప్రజలు ఎమ్మార్వోను కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊట్ల గ్రామంలోని సర్వే నెంబర్ 861 / 3-24లో ఉన్న చిక్కం భూమిని, మాజీ సర్పంచ్ గంగు రమేష్ కుటుంబ సభ్యులు ఆక్రమించారని ఆరోపించారు. ఆ భూమిలో ఆయన అక్రమంగా ఇళ్లు కూడా నిర్మించుకున్నారని, అంతేకాకుండా, మంద పోచమ్మకు చెందిన 30 కుంటల భూమిని కూడా ఆక్రమించి, దానిని వేరే వ్యక్తులకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ఎమ్మార్వో స్పందించి, సర్వే నెంబర్ 861 / 3-24లో భూమిని సర్వే చేయించి, ఆక్రమించిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు.

బస్టాండ్ ప్రాతంలో ప్రైవేట్ వాహనాల జోష్



ప్రైవేట్ వాహనాలు



బోధన్, మనంన్యూస్ : అర్టిసి బస్సుల సౌకర్యం సరిగాలేక పోవడంతో ప్రైవేట్ వాహనాలు అర్టిసి ప్రాంగనంలోని వారి ఇష్టాను సారంగా కోనసాగుతుంన్నాయి. కొందరు వ్యక్తు ఆటోలతోపాటు, వారి దిచక్రవాహనాలను కుండా బస్టాండ్ సమిపంలో ఉంచడంతో పలు ప్రమాదాలకు దారి తీసేఅవకాశం ఉంటుందని ప్రయాణికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధన్, రూద్రూర్ , వర్ని, ఎడపల్లి, కోటగిరి, బస్టాండ్ ప్రాతంలో ప్రైవేటు వాహనాలు జోష్ చూపుతున్నాయి. ఆర్టిసి అధికారులు బస్సులు సమయ పాలన పాటించక పోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దింతో వాహన చోదకులు తమవాహనాలను నేరుగా ప్రాగణంలోకి ప్రవేశించి ప్రయాణికులను ఇతర గ్రామాలకు చెరవేస్తున్నారు. తమ దందానూ మూడుపువులు అరు కాయలుగా ఆర్టిసి అధికారుల నిర్లక్ష్యం తోనే కోనసాగుతుందని దినితో పలు గ్రామాలకు వెల్లాసిన బస్సులు సమయపాలను లేక పోవడం, దానికి తోడు బస్సులు ఆరూట్ వైపు నష్టలు వస్తున్నాయంటు బస్సులు ట్రిప్పలు తగ్గించడంతో ప్రయాణికులు ఆటోలలో ప్రయాణించి వారి ప్రాణాల పైకి తెచుకుంటున్నామని, అంతేకాకుండా 10నుండి 20 రూపాయిలు బస్సులో వెల్లితే ఇంతవరకు ఖర్చు అవుతుందని కాని ఆటోలలో సుమారు 200 రూపాయిలనుండి 300 రూపాయల వరకు ఆటో వారి ఇష్టారాజ్యంగా తీసుకుంటున్నారని ప్రయాణికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధన్ డివిజన్ పరిదిలోని పలు గ్రామాలకువెల్లాసిన బస్సులు సమ యపాలన పై ప్రత్యేక శ్రద్ద చూపాలని ప్రయాణికులు,విద్యార్థులు కోరుతున్నారు.

ఫుట్‌పాత్ పై నిలుచోని ప్రణాలతో చలగాటం...

బోధన్ డివిజన్ పరిదిలోని పలు గ్రామాలకు వెల్లాలిసన విద్యార్థులకు సమయ పాలనలో నడ్పించాలని అదే సమయంలో కొన్ని గ్రామాలనుండి వచ్చె బస్సులలో విద్యార్థులు ఫుట్ బోర్డు వద్ద నిలబడి ప్రయాణించాల్సి వస్తుందని దినితో ఎద్దైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇప్పటికైన బసందింత అధికారులు విద్యార్థులకు కళాశాల , పాఠశాల సమయాలలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సుల సౌకర్యం కల్పించాలని విద్యార్థులు ఫుట్‌షాత్ పై నిలిచి వారి చదువులకోసం దూరం ప్రాతాల నండి వస్తుంటారని ఇట్టి విషయం పై అదనపు బస్సులు వేసి ప్రజలు, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అడవద్దని వారు కోరుతున్నారు.

న్యాయవాద పరిషత్‌కు సహకరించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్ రెడ్డి



ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్ రెడ్డి

నిజామాబాద్ టౌన్, 05 జనవరి, మనం న్యూస్ : నిజామాబాద్ పట్టణంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యలయంలో జిల్లా న్యాయవాద పరిషత్ ఆద్వర్యంలో భద్రత పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. కార్ర్యకమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర న్యాయ వాద పరిషత్ అధ్యక్షుడు, హరిమోహన్ రెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గం పాల్గొన్నారు.ఈ కార్యకమంలో ముఖ్యఅతిధి ప్రసంగంలో హరిమోహన్ రెడ్డి ఉద్యోగులకు, సంఘ సభ్యులకు ప్రభుత్వ పరంగా అన్ని రంగాలలో ఆదుకొమ్మని, ఉద్యోగభద్రత కల్పించాలని పెన్షన్ ఇప్పించాలని, ఆర్యోగ్యకార్డులు ఇచ్చి సహకరిం చాలని కోరారు. ఈ కార్ర్యకమంలో బార్ అసోసియేషన్లు, బోధన్, కామారెడ్డి, నిజామాబాద్, ఎల్లారెడ్డి పాల్గొన్నారు. రాజేశ్వరెడ్డి వెంకటేశ్వర్‌రావుదేశా య్, నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశం, గోపాల్ రావు, గోపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

డి-47 కాల్వాకు గండి



కాల్వకు పడ్డ గండిని పరిశీలిస్తున్న తహసీల్దార్

ఎడపల్లి, జనవరి 5 మనంన్యూస్ : ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామ శివారులో గల డి-47 కాల్వకు గండిపడింది. శుక్రవారం రోజు తహసీల్దార్ లత, నీటిపారుదల శాఖ అధికారి అజంషరీఫ్, గ్రామ రైతులు డి-47 కాల్వకు పడిన గండిని పరిశీలించారు. ఇటీవల నిజాంసాగర్ నుంచి అలీసాగర్‌కు వచ్చే ప్రదాన కాల్వ కట్ట తెగిపోవడంతో డి-47 కట్ట సిసి కొట్టుకపోయిందని, కాల్వ మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ ఎఇకి విన్నవించిన పట్టించుకోలేదని ఆగ్రామ రైతులు తహసీల్దార్‌తో విన్నవించుకున్నారు. కాల్వ కట్ట ప్రమాదకరంగా ఉందని వెంటనే మరమ్మత్తులు చేయించాలని రైతులు కోరడంతో ఆమె వెంటనే స్పందించి కాల్వను పరిశీలించడం జరిగింది. వెంటనే దెబ్బతిన్న కాల్వకట్ట సిసికి మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ ఎఇ అజంషరీఫ్‌కు తహసీల్దార్ లత ఆదేశించారు. తహసీల్దార్ వెంట విఆర్‌వో పూల్‌సింగ్, ఎంపిటిసి ఆకుల సురేష్, రైతులు రాజారెడ్డి, గణపతిరెడ్డి, నగేశం, తదితరులున్నారు.